www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 52 మంగళవారం, జూలై 07, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## ముఖర్జీ సేవలు నిరుపమానం

- దలైలామాతో అనుబంధం గుర్తు చేసుకున్న కిషన్ రెడ్డి



**హైదరాబాద్,జూలై 6 :** శ్యామప్రసాద్ జయంతి, దలైలామా జన్మదినం సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. మిగతా2లో...

## ముగ్గురు పిల్లలున్న జంటలకు 5వేల నజరానా

- ఎపి ప్రభుత్వం కీలక ఆదేశాలు

**అమరావతి,జూలై 6 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జనాభా సమ తుల్యతను కాపాడటం , కుటుంబ సంక్షేమాన్ని పెంపొందించడం లక్ష్యంగా ఒక వినూత్న నిర్ణయాన్ని తీసుకుంది. రాష్ట్రంలో ఎక్కువ సంతానాన్ని మిగతా2లో...



## బండి భగీరత్ బెయిల్‌పై ముగిసిన వాదనలు

- తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు

**హైదరాబాద్,జూలై 6 :** పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో వాదనలు ముగిశాయి. భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేయవద్దని బాధితురాలి తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. మిగతా2లో...

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట

- ఎకో టూరిజం పార్కుల అభివృద్ధికి చర్యలు: పర్యాటకంపై సమీక్షలో సిఎం రేవంత్



**హైదరాబాద్,జూలై 6 :** తారామతి బారాదరి, దుర్గం చెరువులను పూర్తిస్థాయి పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పర్యాటక కేంద్రాలను గుర్తించి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధికి అసవరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో పర్యాటకశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. మంజీరా, దిల్‌కుషా గెస్ట్ హౌస్‌లను ఆధునికీకరించాలని.. టూరిజం హబ్ డెవలప్‌మెంట్ పథకం మిగతా2లో...



## కాళేశ్వరం ఎనిమిదో వింత అన్న పెద్దమనిషి అసెంబ్లీకి రావాలి: పొంగులేటి

**హైదరాబాద్,జూలై 6:**కాళేశ్వరం కట్టింది, ఓపెన్ చేసింది బిఆర్ఎసేనని.. కూలింది తమ హయాంలోనే అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. బిఆర్ఎస్ కు చిత్తశుద్ధి, నిజాయితీ ఉంటే..కాళేశ్వరానికి ఈ గతి పట్టేది కాదని అన్నారు. మాజీ సిఎం కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పై పొంగులేటి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మిగతా2లో...

## బిజెపి కార్యాలయంలో శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి

- ఘనంగా నివాళి అర్పించిన నేతలు రాంచంద్రరావు, దత్తాత్రేయ
- కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల తీరుపై మండిపడ్డ రాంచంద్రరావు

**హైదరాబాద్,జూలై 6 :** జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయతో పాటు పలువురు పార్టీ నాయకులు మిగతా2లో...



# ఆరు రోజుల పాటు ప్రధాని విదేశీ పర్యటన

● ఇండోనేషియాకు చేరుకున్న ప్రధాని మోడీ ● గగనతలంలో యుద్ధవిమానాల ఎస్కార్ట్ ● ఘనంగా స్వాగతం పలికిన ఇండోనేసియా అధ్యక్షుడు



**న్యూఢిల్లీ,జూలై 6 :**ప్రధాని నరేంద్రమోదీ ఇండోనేసియా పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనకు అరుదైన గౌరవం లభించింది. మోదీని ఆ దేశం ప్రత్యేకంగా స్వాగతించింది. ఆయన ప్రయాణిస్తున్న విమానం జకార్తా గగతనలంలోకి ప్రవేశించగానే.. ఆ దేశ వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాలు ఎస్కార్ట్‌గా వచ్చాయి. ప్రధాని మోదీ విమానాశ్రయానికి చేరుకోగానే ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో స్వాగతం పలికారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో పంచుకున్నారు. తాను జకార్తా చేరుకున్నానని.. ప్రబోవో సుబియాంతో స్వాగతం పలికిన తీరు తనను ఎంతగానో కదిలించిందని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో ఇరు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత పెంచే లక్ష్యంతో ముందుకు వెళ్తామన్నారు. ఇండోనేసియాలో పర్యటన ముగిసిన అనంతరం ప్రధాని మోదీ జులై 8న ఆస్ట్రేలియా మిగతా2లో...



## అయోధ్య విరాళాల దోపిడీ వ్యవహారం

దేశానికి బిజెపి క్షమాపణలు చెప్పాలన్న పొన్నం

**సిద్దిపేట,జూలై 6 :** అయోధ్య విరాళాల చోరీపై బిజెపి దేశానికి క్షమాపణలు చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. జేపీ నాయకులు.. రాముని పేరుతో, అక్షింతలపై విరాళాలు అడుక్కున్నారని విమర్శించారు. బీజేపీ నాయకుల అవినీతిని గుర్తించి అయోధ్య ప్రజలే ఆ పార్టీ ఎంపీని ఓడించారన్నారు. ఈ విషయంలో బీజేపీ స్పందించి.. దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శ్రీరామునికి రామ జన్మభూమిలో రామ మందిర విరాళారం నిర్మాణానికి ప్రజలు ఎవరి స్థితికి తగ్గట్టు వారు విరాళాలు ఇచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. విరాళాల్లో కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని ఆరోపించారు. రాజకీయంగా ఎదగడానికి రాముని పేరును కమలం పార్టీ వాడుకుందని ఆరోపించారు. రాజకీయం వేరు, భక్తి వేరని మంత్రి తెలిపారు. ఈ విషయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షా, యూపీ ముఖ్యమంత్రిదే బాధ్యత అని అన్నారు. రాముడి హుండీలోని విరాళాలను ఎత్తుకెళ్లడం దేశ ప్రజలకు అవమానకరమన్నారు. భక్తి పేరుతో, రాముని పేరుతో రాజకీయం చేసే వారి రంగును మిగతా2లో...

# జూన్ 2028 నాటికి ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి

● కార్మికుల భద్రతకు ఎలాంటి రాజీ లేదు ● ప్రాజెక్టు పూర్తితో 4.01 లక్షల ఎకరాలకు సాగునీరు ● టన్నెల్, రిజర్వాయర్లు, కాలువల పనులు సమాంతరంగా పూర్తి ● మూడింతలు పెంచిన సిబ్బంది... ఆధునిక యంత్రాలతో పనులు వేగవంతం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,జూలై 6 :** దక్షిణ తెలంగాణ రైతుల దశాబ్దాల కల అయిన ఎలిమినేటి మాధవరెడ్డి శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టును జూన్ ?2028 నాటికి తప్పకుండా పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అదే సమయంలో టన్నెల్ పనుల్లో పాల్గొంటున్న కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని ఆయన తేల్చిచెప్పారు. ÷రిళిమవారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన మంత్రి, ఈ ప్రాజెక్టు కేవలం ఇంజినీరింగ్ నిర్మాణం మాత్రమే కాదని, దక్షిణ తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షకు రూపం ఇవ్వడమేనని పేర్కొన్నారు. ప్రభుత్వం అవసరమైన నిధులు, భూసేకరణ, సాంకేతిక అనుమతులు, పరిపాలనా అనుమతులను వేగంగా పూర్తి చేసి పనులు నిరంతరాయంగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. టన్నెల్‌తో పాటు డిండి ప్రాజెక్టు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, కాలువల నిర్మాణాన్ని మిగతా2లో...

## కాళేశ్వరంను కూలేశ్వరం చేసింది ఎవరు?

● లక్ష కోట్లు పెట్టి ప్రజల సొమ్ము దుబారా చేశారు
● కాళేశ్వరంపై కెటిఆర్ డ్రామాలు కట్టిపెడితే మంచిది
● బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి సీతక్క



**మహబూబాబాద్,జూలై 6 :** కాళేశ్వరం పేరుతో కెటిఆర్ డ్రామాలు చేస్తున్నారని మంత్రి సీతక్క ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ తీరుపై పై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మహబూబాబాద్‌లో పర్యటించి, పలు కార్యక్రమాల్లో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. కేటీఆర్‌కు అధికార దాహమే తప్ప... ప్రజలపై ప్రేమ లేదని విమర్శించారు. మిగతా2లో...

# ముగ్గురు పిల్లలున్న జంటలకు 5వేల నజరానా

(మొదటి పేజీ తరువాయి)

ప్రోత్సహించేలా సరికొత్త నగదు బహుమతులను, ప్రోత్సాహకాలను ప్రకటిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. దక్షిణాది రాష్ట్రాల్లో మారుతున్న జనాభా రేటు, వృద్ధుల సంఖ్య పెరుగుతుండటం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఈ అడుగులు వేస్తోంది. నూతన విధానం ప్రకారం? ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న కుటుంబాలను ప్రభుత్వం ప్రత్యేకంగా అభినందించనుంది. ఇందులో భాగంగా ప్రతి జిల్లాలో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలు కలిగిన మూడు ఉత్తమ జంటలను ఎంపిక చేసి, వారికి రూ. 5,000 చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేయనున్నారు. వైద్య ఆరోగ్య శాఖ సమక్షంలో ఈ ఎంపిక పక్రియ పారదర్శకంగా జరగనుంది. కేవలం సంతానాన్ని పెంచడమే కాకుండా, తల్లి మరియు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇందులో భాగంగా ఒక కాన్పుకు, మరో కాన్పుకు మధ్య కనీసం రెండేళ్ల కాలం పాటు విరామం పాటించిన దంపతులకు సైతం రూ. 5,000 నగదు ప్రోత్సాహకాన్ని అందించాలని నిర్ణయించారు. ఇది తల్లుల శారీరక ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతుందని అధికారులు భావిస్తున్నారు. సరికొత్త విధానాలు , కుటుంబ నియంత్రణ/సంక్షేమ మార్పులపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాల కోసం పబ్లిసిటీ బ్జడెట్ కింద రూ. 56 లక్షల నిధులను విడుదల చేసింది. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రతి ఒక్కరికీ ఈ పథకాలపై స్పష్టత వచ్చేలా సమాచార శాఖ, ఆరోగ్య శాఖలు కలిసి పనిచేయను న్నాయి. ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక వారోత్సవాన్ని నిర్వహించనుంది. ఈ నెల 11వ తేదీ నుండి 18వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రత్యేక అవగాహన ప్రచార కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టనున్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు మరియు ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొని అర్హులైన దంపతులను గుర్తించి, ప్రభుత్వ మార్గదర్శకాలపై అవగాహన కల్పిస్తారు. ఈ ప్రతిపాదనలు భవిష్యత్తులో ఏపీ జనాభా స్థిరీకరణకు, మానవ వనరుల అభివృద్ధికి ఎంతో తోడ్పడతాయని ప్రభుత్వం ఆశిస్తోంది.

# ఆరు రోజుల పాటు ప్రధాని విదేశీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

చేరుకుంటారు. జులై 9న అక్కడ జరిగే 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుంచి న్యూజిలాండ్‌కు వెళ్లనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల పర్యటనకు బయలుదేరారు. జులై 6 నుంచి 11 వరకు కొనసాగనున్న ఈ ఆరు రోజుల పర్యటనలో ఆయా దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు మోదీ. ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించడంతో పాటు వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇండో-పసిఫిక్ ప్రాంతీయ సహకారం వంటి అంశాలపై కీలకంగా చర్చించనున్నారు. అలాగే భారతీయ ప్రవాసులను ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు ప్రముఖ వ్యాపారవేత్తలతోనూ సమావేశం కానున్నారు. పర్యటనకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ ఓ కీలక ప్రకటన విడుదల చేశారు. ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటనలు భారత యాక్ట్ ఈస్ట్ పాలసీ, మహాసాగర్ విజన్‌కు మరింత బలం చేకూరుస్తాయని ఆయన తెలిపారు. స్వేచ్ఛాయుత, బహిరంగ, సమ్మిళిత ఇండో-పసిఫిక్ ప్రాంత నిర్మాణంపై భారత్ నిబద్ధతను ఈ పర్యటన మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ జులై 6 నుంచి 8 వరకు ఇండోనేషియాలో పర్యటించనున్నారు. ఆ దేశ అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగుతోంది. ప్రధానిగా నరేంద్ర మోదీ నాలుగోసారి ఇండోనేషియాలో పర్యటిస్తున్నారు. జకార్తాలో అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతోతో ప్రధాని మోదీ సమావేశమై ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించనున్నారు. అనంతరం భారతీయ ప్రవాసులను ఉద్దేశించి భారీ సభలో ప్రసంగించను న్నారు. అలాగే యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో ఉన్న యోగ్యకర్తలోని ప్రంబనన్ ఆలయ సముదాయాన్ని సందర్శించనున్నారు. ఇండోనేషియా పర్యటన అనంతరం జులై 8 నుంచి 10 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్‌తో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. అలాగే ఆ దేశ గవర్నర్ జనరల్ సామ్ మోస్టిన్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకోనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించే ఇండియా-ఆస్ట్రేలియా సీఈఓల ఫోరంలో పాల్గొని ఇరు దేశాల ప్రముఖ పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. భారతీయ ప్రవాసులతోనూ ప్రత్యేకంగా సమావేశమవుతారు. ఆస్ట్రేలియాపర్యటన అనంతరం జులై 10, 11 తేదీల్లో న్యూజిలాండ్‌లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఆ దేశ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్ ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగనుంది. మరోవైపు దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత న్యూజిలాండ్‌ను సందర్శిస్తున్న తొలి భారత ప్రధానమంత్రిగా మోదీ నిలవనున్నారు. ఆక్‌లాండ్‌లో ప్రధాని లక్సన్‌తో సమావేశమై వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ద్వైపాక్షిక సహకారం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించనున్నారు. గత రెండేళ్లలో ఇరు దేశాల మధ్య ముఖ్యంగా వాణిజ్యం, రక్షణ రంగాల్లో నమోదైన పురోగతిని సమీక్షించ నున్నారు. అదే సమయంలో ప్రముఖ వ్యాపార, క్రీడా రంగాల ప్రముఖులతోనూ ప్రధాని నరేంద్ర మోదీ సమావేశం కానున్నారు. ఆ తర్వాత భారతీయ ప్రవాసులను ఉద్దేశించి భారీ సభలో ప్రసంగించనున్నారు.

# బిజెపి కార్యాలయంలో శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొని శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ.. అఖండ భారత సాధన కోసం జీవితాంతం కృషి చేసిన మహానేత శ్యామా ప్రసాద్ ముఖర్జీ సేవలను స్మరించుకున్నారు. దేశ సమైక్యత, జాతీయత కోసం ఆయన చేసిన త్యాగాలు ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర రాజకీయాలపై స్పందించిన ఆయన కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయ నాటకాలు ఆడుతున్నాయని ఆరోపించారు. కాళేశ్వరం డ్యాం భద్రతపై జాతీయ డ్యాం భద్రతా సంస్థ హెచ్చరికలు చేసినప్పటికీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఇప్పటికీ మరమ్మతులు ప్రారంభించక పోవడం ప్రభుత్వ ఘోర నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును ఏటీఎంలా మార్చుకుని భారీ అవినీతికి పాల్పడిందని ఆరోపించిన రాంచందర్ రావు, ఆ అవినీతి అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. అవినీతిపై నామమాత్ర చర్యలతో ప్రభుత్వం చేతులు దులుపుకుందని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. మరోవైపు హైడ్రా చర్యలపై కూడా ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను మాత్రమే కూల్చివేస్తున్నారని, అయితే ఎంఐఎంకు చెందిన అక్రమ నిర్మాణాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఫాతిమా విద్యాసంస్థలలో నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు అధికారులే కోర్టుకు తెలిపారని, హైకోర్టు కూడా అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఆక్రమణలు జరిగినట్లు అంగీకరించినప్పటికీ అక్రమ నిర్మాణాలను తొలగించకపోవడం వెనుక కాంగ్రెస్, ఎంఐఎం దోస్తీ కారణమని రాంచందర్ రావు ఆరోపించారు. హైడ్రా నిష్పక్షపాతంగా పనిచేసి అందరికీ ఒకే విధమైన న్యాయం చేయాలని, హైకోర్టు ఆదేశాల మేరకు ఎంఐఎంకు చెందిన అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కాంగ్రెస్, ఎంఐఎం, హైడ్రా వైఖరికి వ్యతిరేకంగా బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజాపోరాటం చేపడుతుందని రాంచందర్ రావు అన్నారు.

# జూన్ 2028 నాటికి ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి



(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. ఎస్ఎల్‌బీసీ ద్వారా శ్రీశైలం జలాశయం నుంచి 40 టీఎంసీల నీటిని తరలించి 4.01 లక్షల ఎకరాలకు సాగునీరు, 618 ఎ÷-లోరైడ్ ప్రభావిత గ్రామాలకు సురక్షిత తాగునీరు, అలాగే పారిశ్రామిక అవసరాలకు నీటి సరఫరా అందుతుందని మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుకు సవరించిన పరిపాలనా అనుమతి వ్యయం సుమారు రూ.12,718 కోట్లు అని తెలిపారు. పనుల వేగం ఎంత ముఖ్యమైనదైనా, కార్మికుల భద్రత దానికంటే ముఖ్యమని మంత్రి స్పష్టం చేశారు. టన్నెల్ అంతటా తగిన లైటింగ్, సమర్థవంతమైన వెంటిలేషన్, సీనియర్ జియాలజిస్టులు, అథారిటీ ఇంజినీర్లు, నిపుణుల నిరంతర పర్యవేక్షణతో పనులు కొనసాగించాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలపై ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. న్నెల్ వద్ద పనిచేసే సిబ్బందిని ఇప్పటికే మూడింతలు పెంచినట్లు, అదనపు యంత్రాలు, ప్రత్యేక పరికరాలు, సాంకేతిక నిపుణులను సమీకరిస్తున్నట్లు తెలిపారు. యంత్రాల రవాణా, కస్టమ్స్ అనుమతులు, సాంకేతిక సిబ్బంది నియామకం వంటి అంశాల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిండి ప్రాజెక్టు, నక్కలగండి రిజర్వాయర్, పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, కాలువల నెట్‌వర్క్ పూర్తయితేనే ఎస్-ఎల్‌బీసీ పూర్తి ప్రయోజనాలు రైతులకు అందుతాయని మంత్రి తెలిపారు. భూసేకరణ పరిహారాన్ని రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేసే పక్రియను వేగవంతం చేయాలని సూచించారు. హై లెవల్ కెనాల్, లో లెవల్ కెనాల్, ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం, కాలువల సామర్థ్య పెంపు పనులపైనా సమీక్ష నిర్వహించిన మంత్రి, అవసరమైన చోట కాలువలను విస్తరించి భవిష్యత్తులో అదనపు నీటి ప్రవాహాలను సురక్షితంగా మోయగల విధంగా రూపకల్పన చేయాలని అధికారులను ఆదేశించారు. 'ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులను జూన్?2028 నాటికి అన్ని విధాలుగా పూర్తి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. ఈ ప్రాజెక్టులు దక్షిణ తెలంగాణ రైతాంగానికి శాశ్వత సాగునీటి భరోసా, బాధిత ప్రాంతాలకు సురక్షిత తాగునీరు అందించి ఆ ప్రాంత అభివృద్ధికి కొత్త దిశ చూపిస్తాయి' అని అన్నారు. సమీక్షలో నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఈ. శ్రీధర్, టన్నెల్ నిపుణుడు కల్నల్ పరిక్షిత్ మెహ్రా, ఇంజినీర్-ఇన్-చీఫ్ (జనరల్) వి. రమేష్ బాబు, ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఒకే సమగ్ర ప్రాజెక్టుగా భావించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో టన్నెల్ పనులు పునఃప్రారంభించిన తర్వాత ఇప్పటికే అర కిలోమీటర్‌కు పైగా పురోగతి నమోదైందని తెలిపారు. దేవరకొండ వైపు నుంచి పనులు సంతృప్తికరంగా కొనసాగుతున్నాయని, శ్రీశైలం వైపు కూడా అన్ని భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పనులు సాగుతున్నాయని చెప్పారు. టన్నెల్ పనులను మరింత వేగవంతం చేసేందుకు మూడు అత్యాధునిక ఆర్మ్ బూమర్ యంత్రాలు ముంబై పోర్టుకు చేరాయని, ఈ నెలాఖరులో పనుల ప్రదేశానికి చేరుకుని నిర్మాణ వేగాన్ని మరింత పెంచనున్నాయని

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

కింద వికారాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నారు. అక్కడ వీరభద్ర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు యాదగిరిగుట్ట తరహాలో కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. క్యూర్ పరిధిలోని అటవీశాఖ భూములను ఎకో టూరిజంగా అభివృద్ధి చేయాలన్నారు.గుర్రంగూడ ఎకో పార్కు తరహాలో నగరంలో మరిన్ని పార్కులను తీర్చిదిద్దాలని సూచించారు. ఫ్యూచర్ సిటీలోని అటవీ భూములను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాలి. అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టుల కోసం ప్రత్యేకాధికారులను నియమించాలన్నారు. పురానాపూల్, హెరిటేజ్ బ్రిడ్జిలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలి. ట్రాఫిక్‌ను మళ్లించి బ్రిడ్జిపై పర్యాటకుల కోసం ఏర్పాట్లు చేయాలి. డిసెంబర్‌లో జరిగే గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమిట్ ఏర్పాట్లు ప్రారంభించాలని సీఎం రేవంత్ దిశానిర్దేశర చేశారు.

# అయోధ్య విరాళాల దోపిడీ వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు గుర్తించాలని తెలిపారు. దేవుడి పేరుపై బీజేపీ స్కాం చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. అయోధ్యలో రామ జన్మభూమి నిర్మాణం జరగాలనీ శిలాన్యాసం రాజీవ్ గాంధీ గారు వేశారు..అయోధ్య ట్రస్ట్ నిర్వాహకులు ప్రధాని మోడీ, అమిత్ షా,ముఖ్యమంత్రి గారికి సన్నిహితులు వారు ఎందుకు స్పందించడం లేదన్నారు. హుండీలు కొల్లగొట్టారు..రాముని పేరు మీద దేశ వ్యాప్తంగా వసూలు చేసిన చందాలు ఎత్తుకొని పోయారు.. ఇక్కడ ప్రతి ఊర్లో అక్షింతలు పంచి ఓట్లు అడిగారు.. మీకు రామునికి వ్యతిరేకం కాదు..మేము శ్రీరాముడి కళ్యాణంలో పాల్గొంటాం..ఇల్లంతకుంట రామాలయంలో నేను ఎంపీగా ఉన్నప్పుడు ప్రారంభించిన బోజన కార్యక్రమం ఇప్పటికీ నడుస్తుంది..రామాలయం పై బీజేపీ పెద్దలు స్పందించాలి...భక్తి పేరు మీద రాముని పేరు మీద రాజకీయాలు చేసే వారు మాట్లాడాలని పొన్నం అన్నారు. అక్కడ జరిగిన దానిపై పొరపాటు అని దేశ ప్రజలకు క్షమాపణలు అడగాలి..రామ జన్మభూమి అయోధ్య ఆలయంలో సొమ్ములు దొంగిలించడంపై హిందువులు అందరికీ అవమానం..దేవుడి పేరు మీద జరిగిన స్కాం.. దేవుడి స్కాం కి వాడుకున్న పార్టీ బీజేపీ అన్నారు. మజ్లిస్ పేరు తీయంది కిషన్ రెడ్డి బతకడు..కిషన్ రెడ్డి గెలవాలంటే మజ్లిస్ ను తిట్టాలి ఇది వారి రాజకీయాలు అంటూ విమర్శించారు. రాష్ట్రంలో ఓటరు సవరణ పక్రియ జరుగుతుంది. ఓటరు సవరణ ప్రజాస్వామ్యంలో చాలా ముఖ్యమైంది..ప్రతి ఇంటింటా ఎన్యూమరేషన్ ఫారాలు చేరాయి.. బిఎల్‌వోలతో సమన్వయం చేసుకుంటూ అర్హత కలిగిన ఒక ఓటు కూడా మిస్ కాకుండా చూడాలన్నారు. నేను స్వయంగా ఏడు మండలాలు ప్రత్యక్షంగా తిరిగాను..మా పార్టీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చాం..హైదరాబాద్ ,సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో బతిస పై ఉప ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరిగింది..ఓటరు సవరణ పక్రియ విజయవంతంగా జరగాలని అన్నారు.

# ముఖర్జీ సేవలు నిరుపమానం

(మొదటి పేజీ తరువాయి)

ముఖర్జీ సేవలను ఆయన కొనియాడారు. అలాగే దలైలామా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలలని ఆకాంక్షించారు. దలైలామాతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. హైదరాబాద్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి సర్కారుకు మజ్లిస్ పార్టీ అంటే భయమా, ప్రేమా లేక రెండూ ఉన్నాయా అని ఆయన ప్రశ్నించారు. భూములు, రియల్ ఎస్టేట్ వ్యవహారాల్లో కమిషన్ల కోసం ఆరాటపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఇందుకోసం సామాన్య ప్రజల జీవనోపాధిని బలిచేస్తోందని ఆరోపించారు. అదే సమయంలో మజ్లిస్ పార్టీ అగ్రనేతల ప్రయోజనాలను కాపాడేందుకు ఈ ప్రభుత్వం ఎంత దూరమైనా వెళ్లేందుకు వెనుకాడటం లేదని మండిపడ్డారు. రేవంత్ సర్కార్ సాగిస్తున్న పక్షపాత పాలనకు హైడ్రా చర్యలే ప్రత్యక్ష ఉదాహరణ అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# బండి భగీరత్ బెయిల్‌పై ముగిసిన వాదనలు

(మొదటి పేజీ తరువాయి)

భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశముందని కోర్టులో పేట్ బషీరాబాద్ పోలీసులు కౌంటర్ దాఖలు చేశారు. నిందితుడిపై బాలిక తల్లి ఫిర్యాదు చేయగా పోక్సో కేసు నమోదు చేశామని తెలిపారు. బాలిక వాంగ్మూలాన్ని నమోదు చేశాక ఆరోపణలు తీవ్రంగా ఉండట ంతో అభియోగాలను సవరించినట్లు పోలీసులు చెప్పారు. బాధితురాలి వాంగ్మూలం ప్రకారం నిందితుడు స్నేహం పేరుతో పరిచయం చేసుకుని, పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడంటూ ప్రభు త్వం తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. బండి భగీరథ్ తండ్రి కేంద్ర మంత్రి కాబట్టి కేసుపై ప్రభావం చూపుతోందని బాధితురాలి తరఫు న్యాయవాది వాదించారు. దర్యాప్తు దశలో బెయిల్ మం జూరు చేయవద్దని కోరారు. ఇంకా ఈ కేసులో సాక్షులను విచారణ చేయాల్సి ఉందని.. బెయిల్‌పై బయటకు వస్తే సాక్షులు స్టేట్‌మెంట్ ఇవ్వడానికి నిరాకరించే అవకాశం ఉందని పేర్కొన్నారు. బండి భగీరథ్ జైల్లో ఉన్నప్పుడే కేసు విచారణ పారదర్శకంగా జరుగుతుందని కోర్టులో బాధితురాలి తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు ముగియడంతో తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది.

# కాళేశ్వరం ఎనిమిదో వింత అన్న పెద్దమనిషి అసెంబ్లీకి రావాలి: పొంగులేటి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ..కాళేశ్వరం కట్టడానికి బిఆర్ఎస్ ప్రభుత్వానికి రూ.లక్షల కోట్లు వచ్చాయి కానీ పేదవాడికి ఇల్లు కట్టించి ఇవ్వడానికి వారికి మనసు రాలేదని పొంగులేటి మండిపడ్డారు. బిఆర్ఎస్ సలహాలు, సూచనలు ఇస్తామంటే అసెంబ్లీ పెడతామని, కాళేశ్వరం ఎనిమిదో వింత అన్న పెద్దమనిషి అసెంబ్లీకి రావాలని సూచించారు. బిఆర్ఎస్ చేసిన పాపాలన్నీ చెప్పి అసెంబ్లీ సాక్షిగా కడుక్కోవాలని, ఇప్పటికైనా అసెంబ్లీకి వచ్చి కాళేశ్వరంపై వివరణ ఇవ్వాలని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

# కాళేశ్వరంను కూలేశ్వరం చేసింది ఎవరు?

(మొదటి పేజీ తరువాయి)

పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారని మంత్రి ప్రశ్నించారు. కాళేశ్వరం కట్టింది.. కూలిపోయింది బీఆర్ఎస్ హయాంలోనే అని ప్రస్తావించారు. కాళేశ్వరం పేరుతో లక్షన్నర కోట్లను వృథా చేశారని ఆరోపించారు. మళ్లీ అధికారం కావాలంటున్నారని.. ఆ ప్రాజెక్టులో నీటిని నిల్వచేస్తే పరివాహక గ్రామాలన్నీ కొట్టుకుపోవాలని కేటీఆర్ చూస్తున్నారా.. అని మంత్రి సీతక్క ప్రశ్నించారు. పదేళ్లలో తెలంగాణ ప్రజల జీవితాలను బీఆర్ఎస్ తాకట్టు పెట్టిందని మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో నీటి పారుదల శాఖను నాశనం చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నాయకులు ఏది ముట్టుకుంటే అది నాశనమని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక ఇరిగేషన్ శాఖను చక్కదిద్దామని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నాయకుల లాభం కోసం కాళేశ్వరం కట్టారు తప్ప.. తెలంగాణ ప్రజల కోసం కాదని చెప్పుకొచ్చారు. కోట్లు ఖర్చు చేసి నామమాత్రపు ఆయకట్టు ఇచ్చారని మంత్రి తెలిపారు. ఆ ప్రాజెక్టులు అన్ని అసంపూర్తిగా ఉన్నాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది కేసీఆర్ హయాంలోనే.. కూలిపోయింది వాళ్ల హయాంలోనే అని ఇంజినీర్లు రిపోర్ట్ ఇచ్చారని ప్రస్తావించారు. కన్నెపల్లి పంపు దగ్గరకు పోయి ప్రాణహిత పంపు ఆన్ చేసి నీళ్లు ఇవ్వాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ నాటకాలు ఆడుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు సరిగ్గా కడితే ఈ పరిస్థితి వచ్చేది కాదని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ వల్లే కాళేశ్వరం నీళ్లు ఉపయోగించలేక పోతున్నామని అన్నారు. నాసిరక నిర్మాణం వల్లే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు ఉపయోగించలేక పోతున్నామని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఫౌండేషన్ తప్పుగా ఉందని అధికారులు రిపోర్ట్ ఇచ్చారని తెలిపారు. కాళేశ్వరం ఇలానే కొనసాగిస్తే ప్రమాదమని అంతర్జాతీయ, జాతీయ నీటి నిపుణులు నివేదిక ఇచ్చారని అన్నారు.

# చదువుకు ఆర్థిక ఇబ్బందులు అడ్డు కావోద్దు .

**- విద్యార్థినికి అండగా నిలిచిన**

**- బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న**



ములుగు జిల్లా ప్రతినిధి జూలై 06(పీపుల్స్ న్యూస్)

ఏటూరునాగారం,సేవే లక్ష్యంగా ప్రజల మధ్య నిరంతరం ఉంటూ విద్య, వైద్యం, ఉపాధి వంటి రంగాల్లో అవసరమైన వారికి చేయూతనందిస్తున్న బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు.ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని అంబటి శ్రీనిధి ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు అవసరమైన నోట్‌బుక్స్ కొనుగోలు చేయలేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని భూక్య జంపన్న దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే స్పందించారు. విద్యార్థిని చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఈరోజు తన మిత్రుల ద్వారా ఆమె ఇంటికి వెళ్లి అవసరమైన నోట్ బుక్స్‌ను అందజేయించారు.ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, "ఆర్థిక పరిస్థితులు ఏ విద్యార్థి చదువుకు అడ్డంకి కాకూడదు. చదువుకోవాలనే తపన ఉన్న ప్రతి విద్యార్థికి తమ వంతు సహాయం అందించడం సామాజిక బాధ్యత. భవిష్యత్తులో కూడా విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో అవసరమైన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటాను" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుండారపు రాజు గంగపుత్ర, ఎర్రల్ల నాగరాజు, పెంపెల్లి రాజు, పెంపెల్లి సంపత్, కొంకటి కృష్ణ, గణేష్ పాల్గొన్నారు.

# వరంగల్ డీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన.



ములుగు జిల్లా (వెంకటాపూర్) జూలై 6( పీపుల్స్ న్యూస్)

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నల్లగుంటగ్రామంలో సోమవారం వరంగల్ డీసీసీ బ్యాంక్, ములుగు శాఖ, వెంకటాపూర్ పిఏసిఎస్ ఆధ్వర్యంలో, నాబార్డ్ వారి ఆర్థిక సహకారంతో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ భూక్య శ్రీదేవి శంకర్ హాజరై మాట్లాడుతూ డిసిసి బ్యాంక్ సేవలు వినియోగించుకోవాల్సిందిగా తెలియజేశారు. బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ కార్తీక్ రెడ్డి ప్రజలకు బ్యాంక్ ఖాతా,పొదుపు, ఫిక్స్డ్ డిపాజిట్ యొక్క ప్రాముఖ్యత, పి ఎం జె జె బి వై (ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన), పి ఎం ఎస్ బి వై (ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన), కేవైసీ, రీ కేవైసీ, అలాగే బ్యాంకు ద్వారా అందిస్తున్న వివిధ రకాల రుణ సౌకర్యాల గురించి వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ తంగళ్ళపల్లి శ్రీధర్, పిఏసిఎస్ సిబ్బంది యాట లింగయ్య, కోటయ్య గ్రామస్తులు నరసింహారెడ్డి, మేర్గు మల్లయ్య, బుర్ర అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ మండలంలో భారీ చోరీ.. రూ.25 లక్షల విలువైన బంగారం, వెండి అపహరణ



వెంకటాపూర్, జూలై 6 (పీపుల్స్ న్యూస్)

వెంకటాపూర్ మండలంలోని గుంటూరుపల్లి గ్రామంలో భారీ చోరీ చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మోతే రమాదేవి ఇంట్లో జూలై 4వ తేదీ రాత్రి గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు.ఇంటి తాళాలు పగులగొట్టి లోనికి ప్రవేశించిన దుండగులు, ఇంట్లోని బీరువాను ధ్వంసం చేసి అందులో భద్రపరిచిన సుమారు 20 తులాల బంగారు ఆభరణాలు, 30 తులాల వెండి వస్తువులను అపహరించారు. దొంగిలించబడిన నగలు, వెండి వస్తువుల ప్రస్తుత మార్కెట్ విలువ సుమారు రూ.25 లక్షలు ఉంటుందని బాధితురాలు తెలిపింది.సోమవారం బాధితురాలు మోతే రమాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెంకటాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం పోలీసులు, క్లూస్ టీం, టెక్నికల్ టీం సంఘటన స్థలాన్ని సందర్శించి ఆధారాలను సేకరించారు. వేలిముద్రలు, ఇతర సాంకేతిక ఆధారాల కోసం క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులను త్వరలోనే గుర్తించి అరెస్టు చేస్తామని పోలీసులు పేర్కొన్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలిగ్రామీణ ప్రాంతాల్లో ఇటీవలి కాలంలో చోరీ ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. విలువైన బంగారం, నగదు ఇంట్లో నిల్వ ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని, ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో పొరుగువారికి సమాచారం ఇవ్వాలని సూచించారు.అలాగే వీలున్న కుటుంబాలు తమ ఇళ్లకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరాలను అరికట్టడంతో పాటు నిందితులను గుర్తించడం సులభమవుతుందని అభిప్రాయపడుతున్నారు. గ్రామాల్లో ప్రభుత్వం, గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే చోరీలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని పలువురు మేధావులు, గ్రామస్థులు సూచిస్తున్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి.

- జిల్లా ప్రగతికి కార్యాచరణ వేగవంతం.
- యూరియా సరఫరా పై అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి.
- అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలి.
- మేడారం మాస్టర్ ప్లాన్ పై ప్రత్యేక దృష్టి సారించాలి.
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క.









ములుగు జిల్లా ప్రతినిధి జూలై 06 ,(పీపుల్స్ న్యూస్)

మేడారం ఆలయ అభివృద్ధి, మాస్టర్ ప్లాన్ అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని, వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో కొనసాగుతున్న పెండింగ్ అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావుతో కలిసి మేడారం ఆలయ అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ, ఐడీఓసీ పనుల పురోగతి, రామచంద్రపురం భూసర్వే, పైలాన్ నిర్మాణం, వర్షాల పరిస్థితి, రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి చేపట్టాల్సిన సన్నాహక చర్యలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ రహదారుల అభివృద్ధి కోసం పంచాయతీరాజ్ శాఖ ద్వారా సుమారు రూ.6,000 కోట్ల విలువైన పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ములుగు జిల్లాలో పర్యటించే సందర్భంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. జాతీయ రహదారి పక్కన గట్టమ్మ దేవాలయం సమీపంలో పంచాయతీరాజ్ రోడ్డు పనులకు భూమిపూజ, నూతన కలెక్టరేట్, మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్, కేంద్రీయ విద్యాలయం, పొట్లాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్, కరకట్టల నిర్మాణం తదితర కీలక అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన ప్రధాన అభివృద్ధి కార్యక్రమాలను ఒకే శిలాఫలకంపై పొందుపరిచి, రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.మేడారం సమ్మక్క--సారలమ్మ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఆలయ పరిసరాల్లో భూసేకరణ, రహదారుల విస్తరణ, క్యూ లైన్ల పునర్వ్యవస్థీకరణ, అతిథి గృహం, ఆసుపత్రి, కాటేజీలు, పార్కింగ్, పారిశుధ్య సదుపాయాలు, జంపన్న వాగు పరిసరాల అభివృద్ధి తదితర అంశాలతో సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సూచించారు. ప్రకృతి అందాలను పరిరక్షిస్తూ పర్యాటక అభివృద్ధికి అనుగుణంగా పనులు చేపట్టాలని, గట్టమ్మ దేవాలయం, పంచాయతీరాజ్ పైలాన్, ట్రైబల్ యూనివర్సిటీ, కలెక్టరేట్ తదితర ప్రాంతాలను అనుసంధానిస్తూ ములుగు జిల్లాను ఆకర్షణీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆలయ అభివృద్ధి పనుల్లో పూజారులు, స్థానిక ప్రజలు, అధికారులు పరస్పర సహకారంతో ముందుకు రావాలని కోరారు.

యుద్ధ ప్రాతిపదికన జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రామచంద్రపురం పరిధిలోని 10,600 ఎకరాల భూముల రీసర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని, పొట్లాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్, రామప్ప--లక్నవరం పైప్‌లైన్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. జంపన్న వాగులో ఏడాది పొడవునా నీరు ఉండేలా చర్యలు చేపట్టాలని, రైతులకు యూరియా కొరత లేకుండా తగిన నిల్వలు, సరఫరా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వరదల సమయంలో అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, పట్వారిపల్లె, సర్వాపురం గ్రామాల్లో రీసర్వే ప్రక్రియను వేగవంతం చేసేందుకు సర్వేయర్ల ప్రత్యేక బృందాలను సిద్ధం చేయాలని సూచించారు. వర్షాకాలంలో తాగునీరు కలుషితం కాకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టి ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని, అటవీశాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల మొక్కలను అందుబాటులో ఉంచి విస్తృతంగా మొక్కల నాటకం చేపట్టాలని ఆదేశించారు.

అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ముందుగా మేడారం ఆలయానికి సంబంధించిన పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, రైతుబంధు, ఉద్యోగుల జీతాల చెల్లింపులు పూర్తయిన వెంటనే పెండింగ్ బిల్లులను కూడా విడుదల చేసే చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాలు, వరదల అవకాశాలను ముందుగానే అంచనా వేసి లోతట్టు ప్రాంతాలు, వాగులు, వంకల పరిసర గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. మంచినీటి సరఫరాలో కలుషితం కాకుండా పైప్‌లైన్ లీకేజీలను వెంటనే సరిచేయాలని, నీటి నిల్వ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వాగులు, వంకలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో గర్భిణీలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారిని అవసరమైతే ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా పరిపాలన, పోలీసు, ఎండోమెంట్స్, పారిశుధ్య, వైద్య, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనా, అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, ఎం. సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్వో రవికుమార్, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

**-- అర్హులైన ప్రతి ఓటరుకు పూర్తి సహకారం అందించాలని పిలుపు**

**-- మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



బాలానగర్ జలై 07 (పీపుల్స్ న్యూస్)

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ప్రభాకర్ రెడ్డి నగర్‌లో బీఆర్ఎస్ నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. స్థానిక పార్టీ నాయకులతో కలిసి అధికారులు, బూత్ స్థాయి అధికారులు నిర్వహిస్తున్న ఓటరు నమోదు, వివరాల సేకరణ, ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ తదితర కార్యక్రమాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఎన్యుమరేషన్ పత్రాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాన్ని అధికారులను, బూత్ స్థాయి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు ఓటరు జాబితాలో తప్పకుండా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు, సవరణ, మార్పులు, చేర్పుల ప్రక్రియలో ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. అదేవిధంగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, ఓటర్లకు ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఎదురైతే వెంటనే స్పందించి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అందరూ బాధ్యతా యుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ఈమేరకు అధికారులు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే, ఓటర్ల వివరాల ధృవీకరణ, ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలించి, ప్రక్రియ పారదర్శకంగా కొనసాగాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి నగర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు రాంరెడ్డి, సుదర్శన్ రెడ్డి, సాగర్, విష్ణు, కరుణాకర్ తదితరులు పాల్గొని, ఓటర్లకు పూర్తి సహకారం అందించేందుకు పార్టీ తరఫున ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**-- ఫతేనగర్ మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కె. శివానంద్**



బాలానగర్ జలై 07 (పీపుల్స్ న్యూస్)

ఫతేనగర్ డివిజన్ మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధానమంత్రి, మహోనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, సమాన అవకాశాల సాధన కోసం జీవితాంతం అలుపెరగని పోరాటం చేసిన గొప్ప నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. వ్యవసాయ రంగం అభివృద్ధికి, దేశ రక్షణ వ్యవస్థ బలోపేతానికి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ఆయన అందించిన విశిష్ట సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కె. శివానంద్, కార్య నిర్వాహక అధ్యక్షుడు సి. కృష్ణ, ప్రధాన కార్యదర్శి సి. నరేందర్, ఉపాధ్యక్షుడు హరి, శివ, మధు, ప్రభాకర్, క్రాంతి కృష్ణ, సతీష్ కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి అశోక్ చారి పాల్గొన్నారు. అదేవిధంగా మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు నర్సింగ్ రావుతో పాటు పలువురు సంఘ సభ్యులు, సామాజిక కార్యకర్తలు హాజరై డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఆశయాలను ప్రతి ఒక్క రూ ఆచరణలో పెట్టి సమానత్వం, సామాజిక న్యాయం, సోదరభావం నెలకొల్పేందుకు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# ఫతేనగర్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన కుక్కల క్రాంతి ముదిరాజ్

**-- పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ**



బాలానగర్ జలై 07 (పీపుల్స్ న్యూస్)
కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఫతేనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం కుక్కల క్రాంతి ముదిరాజ్ తనపై పార్టీ నాయకత్వం ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ సంఘం చైర్మన్ బండి రమేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా క్రాంతి ముదిరాజ్ మాట్లాడుతూ, ఫతేనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తనకు బాధ్యతలు అప్పగించడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. ఈ పదవిని కేవలం హోదాగా కాకుండా ప్రజలకు సేవ చేసే అవకాశంగా భావిస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించిన బండి రమేష్ నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయనని, ఆయన మార్గదర్శకత్వంలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ డివిజన్‌లో ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తానని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యమని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పార్టీ సభ్యత్వ నమోదు, ఇంటింటి ప్రచారం, ప్రజా సమస్యలపై ఉద్యమాలు, యువత, మహిళలను కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షించే కార్యక్రమాలతో ఫతేనగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కార్యాచరణ రూపొందిస్తామని ఆయన వెల్లడించారు. పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేస్తే కాంగ్రెస్ విజయపథంలో ముందుకు సాగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మర్యాదపూర్వక సమావేశంలో ప్రోటోకాల్ కన్వీనర్ సూరజ్ తివారీ, నర్సింగ్ రావు, కుమార్ స్వామి, వరలస్వామి, మద్దూరి రాము, మద్దూరి కిరణ్, చిటకోరు నరి, అమీద్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని క్రాంతి ముదిరాజ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఫతేనగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంలో కుక్కల క్రాంతి ముదిరాజ్ సమర్థవంతంగా పనిచేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ నాయకత్వం అప్పగించిన బాధ్యతలను విజయవంతంగా నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో నిర్వహించబడగా, పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది.

## ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న దయాకర్‌ను పరామర్శించిన

**- బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న గారు.**



ములుగు జిల్లా ప్రతినిధి జూలై 06 ( పీపుల్స్ న్యూస్)
ములుగు జిల్లా జాకారం గ్రామానికి చెందిన దయాకర్ ఇంటి పైకప్పు మరమ్మతులు చేస్తుండగా రేకులు పగిలి ప్రమాదవశాత్తు కిందపడటంతో తీవ్రంగా గాయపడి చేయి విరిగింది. అనంతరం ఆయనను హన్మకొండలోని గార్డియన్ హాస్పిటల్‌లో చికిత్స నిమిత్తం చేర్పించారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న హాస్పిటల్‌కు వెళ్లి దయాకర్ ని పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## ఘనంగా కౌడి పీర్ల వేడుకలు





నర్వ జులై 6
మండల కేంద్రంలో లంకాల గ్రామంలో కౌడి పీర్ల వేడుకలు ఘనంగా జరుపుకున్నారు యువకులు అలా యీ ఆడుతూ మహిళలు బొడ్డెమ్మలు చేస్తూ మొహరం వేడుకలను కుల మతాలకూ తీతంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పీర్లకు పూలు దట్టీలు కందూర్లు జరుపుకోవడం జరిగింది వృద్ధులు యువకులు తదితరులు పాల్గొన్నారు

# ఫిరోజ్‌గూడలో విద్యుత్ ప్రమాదాల నివారణకు చెట్ల కొమ్మల తొలగింపు

**-- మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**



బాలానగర్ జలై 07 (పీపుల్స్ న్యూస్)
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ పరిధిలో వర్షాకాలం నేపథ్యంలో బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్‌గూడ ప్రాంతంలో బలమైన గాలుల కారణంగా చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలను తాకి నిప్పురవ్వలు ఎగిసిపడటంతో పాటు విద్యుత్ అంతరాయం, షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని స్థానిక ప్రజలు బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. స్థానికుల ఫిర్యాదుపై వెంటనే స్పందించిన ఆవుల రవీందర్ రెడ్డి సోమవారం సైబరాబాద్ మున్సిపల్ సిబ్బంది పట్టణ జీవవైవిధ్య విభాగం సెక్షన్ పర్యవేక్షకుడు నాగరాజు, తెలంగాణ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ సెక్షన్ సహాయ ఇంజనీర్ వెంకటేశ్వర్ మరియు స్థానికులతో కలిసి సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించారు. పరిశీలన అనంతరం ప్రత్యేక నిచ్చెన వాహనం సహాయంతో విద్యుత్ తీగలకు అడ్డంగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించే పనులను చేపట్టించారు. ఈ పనులను ఆవుల రవీందర్ రెడ్డి స్వయంగా పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తి చేయించారు. దీంతో విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు తగలకుండా చేసి, షార్ట్ సర్క్యూట్, నిప్పురవ్వలు, విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశాలను గణనీయంగా తగ్గించారు. ఈ సందర్భంగా ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సమస్యను వెంటనే గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి పరిష్కారం చూపిన ఆవుల రవీందర్ రెడ్డికి స్థానిక ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు స్పందిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి. యాదయ్య, ఎడ్ల సదానంద్, మందడి సుధాకర్ రెడ్డి, పంజా రాంచందర్ ముదిరాజ్, ఎడ్ల ప్రభాకర్ మల్లారెడ్డి, ఎడ్ల శ్యామ్, గోకారి సుధాకర్, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులపై తక్షణ స్పందన

**:- చట్టపరిధిలో పరిష్కారానికే ప్రాధాన్యం**

**:- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



రామగుండం,జులై 6
సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో కమిషనరేట్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి ఫిర్యాదులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా నేరుగా స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుదారుడి సమస్యను శ్రద్ధగా విన్న పోలీస్ కమిషనర్ వెంటనే స్పందించి,సంబంధిత స్టేషన్ హౌస్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదుల వివరాలను తెలుసుకుని, చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ బాధితులకు న్యాయం చేయడమే పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని,ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.
భూ వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులు ప్రధానంగా సివిల్ స్వభావం కలిగినవని,అలాంటి వివాదాలను సంబంధిత న్యాయస్థానాల ద్వారానే పరిష్కరించుకోవడం శాశ్వతమైన,చట్టబద్ధమైన మార్గమని తెలిపారు. ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని దాడులు,గొడవలకు పాల్పడరాదని,శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ఏవైనా వివాదాలు లేదా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పోలీసులను ఆశ్రయించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలి

◆రేపటిలోగా రాష్ట్రవ్యాప్తంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 100 శాతం పూర్తి చేయాలి
◆పంపిణీ చేసిన ప్రతి ఎన్యుమరేషన్ ఫారాన్ని బీఎల్‌వోలు తిరిగి సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి
◆ఎన్యుమరేషన్ ఫారాలను బీఎల్‌వోలు మాత్రమే పంపిణీ చేయాలి
◆రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి




ములుగు జిల్లా ప్రతినిధి జూలై 06 (పీపుల్స్ న్యూస్)
ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశిత గడువుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి,వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ములుగు జిల్లా నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ దాదాపు పూర్తయిందని, రాష్ట్రవ్యాప్తంగా రేపటిలోగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీని 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఇళ్లకు వెళ్లిన సమయంలో తాళం వేసి ఉంటే వాటిని 'అబ్సెంట్'గా నమోదు చేయాలని, అవసరమైతే తర్వాత మరోసారి సందర్శించి ఫారాలను అందజేయాలని సూచించారు. పంపిణీ చేసిన ప్రతి ఎన్యుమరేషన్ ఫారాన్ని బూత్ లెవల్ అధికారులు తిరిగి సేకరించి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా డిజిటలైజేషన్ ప్రక్రియను రాష్ట్రవ్యాప్తంగా వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. తప్పుడు సమాచారం అందిస్తే ఆర్.పి.ఐ యాక్ట్ సెక్షన్ 31 ప్రకారం చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాన్ని ఎలా పూరించాలో వివరించడంలో ఇబ్బంది పడుతున్న బీఎల్‌వోలకు సూపర్‌వైజర్లు సహకరించాలని, ఎన్నికల నమోదు అధికారులు ,సూపర్‌వైజర్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అవసరమైన చోట అనుభవం ఉన్న వాలంటీర్లను నియమించి బీఎల్‌వోలకు సహకారం అందించాలని తెలిపారు. ప్రతి ఓటరికి ఒక ఎన్యుమరేషన్ ఫారాన్ని అందజేసి, పూరించిన ఫారాన్ని మాత్రమే తిరిగి తీసుకోవాలని, రెండు ఫారాలను ఒకేసారి తిరిగి తీసుకుంటున్నారనే వార్తలు వస్తున్నాయని, అలాంటి విధానం ఎట్టి పరిస్థితుల్లోనూ అనుసరించరాదని స్పష్టం చేశారు. పూరించిన ఎన్యుమరేషన్ ఫారాలపై తప్పనిసరిగా ఓటర్ల సంతకాలు ఉండేలా చూడాలని ఆదేశించారు. ఎన్యుమరేషన్ ఫారాలను బీఎల్‌వోలు మాత్రమే పంపిణీ చేయాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులు లేదా బూత్ లెవల్ ఏజెంట్లు ఫారాలను పంపిణీ చేయరాదని స్పష్టం చేశారు. ఓటర్ల చిరునామాలను గుర్తించడంలో మాత్రమే బీఎల్ఏలు బీఎల్‌వోలకు సహకరించవచ్చని తెలిపారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను కూడా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 98 శాతం పూర్తయిందని,మంగళవారం నాటికి 100 శాతం పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 13.88 శాతం ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని, ఫారాల పంపిణీ పూర్తవుతున్న నేపథ్యంలో డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనితీరు తక్కువగా ఉన్న బూత్ లెవల్ అధికారులకు బీఎల్‌వోలు సూపర్వైజర్లు, వాలంటీర్ల సహకారాన్ని అందిస్తూ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ, వారి సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ పారదర్శకంగా ప్రక్రియను కొనసాగిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నమోదు అధికారి ఆర్డీవో కృష్ణవేణి, ఏఈఆర్ఓ తహసిల్దార్ విజయ భాస్కర్, ఎన్నికల సూపరింటెంట్ సలీం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో కీలక నియామకాలకు నియామక పత్రాల అందజేత.

**- సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షారెడ్డి చేతుల మీదుగా బాధ్యతల స్వీకారం**





దౌల్తాబాద్ జూలై 6
సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో పార్టీ అధిష్ఠానం ఇటీవల ప్రకటించిన కీలక నియామకాల నేపథ్యంలో నూతనంగా ఎంపికైన దుబ్బాక నియోజకవర్గ నాయకులకు జిల్లా అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షారెడ్డి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పడాల రాములుకు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా, గణేష్ పంచమికి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, జనగామ మల్లారెడ్డికి దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియామక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తూంకుంట ఆంక్షారెడ్డి మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేసే నాయకత్వానికి కాంగ్రెస్ అధిష్ఠానం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన నాయకులు గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేస్తూ, పార్టీని మరింత బలోపేతం చేసేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతనంగా నియమితులైన నాయకులు మాట్లాడుతూ, తమపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాల సాధన కోసం నిబద్ధతతో పనిచేస్తూ, ప్రతి కార్యకర్తను కలుపుకొని కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్



**రామగుండం,జులై 6 :-**
అంతార్గం మండలం ముర్ ముర్ గ్రామంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సహకారంతో సర్పంచ్ సిసి రోడ్డులను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూప-శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో ఎలక్షన్ లో ప్రజలకు కులమతాలకు అతీతంగా ఏ సమస్య ఉన్న,ఇచ్చిన మాటకు కట్టుబడి ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కారం చేయడం,ప్రతి ఏటా ముస్లిం మైనార్టీలు పీర్ల పండుగ జరుపుకోవడం జరుగుతుంది. వర్షాకాలం వచ్చిందంటే పీర్ల గుడి వద్దకు వెళ్లాలంటే ముస్లిం మైనార్టీ సోదరులకు వెళ్లడానికి దారితో అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని వారు సమస్యను తెలిపిన వెంటనే దీనిని గ్రహించినటువంటి సర్పంచ్ ఇబ్బందులు తొలగించడానికి సిసి రోడ్డును నిర్మాణం చేపట్టడం జరిగింది. దీనిలో భాగంగానే ఎన్ ఆర్ జీ ఎస్ నిధులతో ఐదు లక్షల సిసి రోడ్డు మెయిన్ రోడ్ నుండి పీరీల మజీద్ గుడి వద్దకు రోడ్ ప్రారంభించడం జరిగిందని, రాబోయే కాలంలో గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను తక్షణమే పరిష్కారం చేస్తానని ప్రజలకు గ్రామ సర్పంచ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఉరిమెట్ల రాజలింగం,మాజీ సర్పంచ్ బాధారవేణి స్వామి,మైనార్టీ సోదరులు మాజీ వార్డు సభ్యులు ఎండి శంషుద్దీన్,ఎండి ముజ్జు,గ్రామ ప్రజలు మాదాసు శ్రీనివాస్, వినయ్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నూతన సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన

**- జిల్లా కలెక్టర్ బోర్ఢదే హేమంత్ సహదేవరావు**









**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 06 (పీపుల్స్ న్యూస్)**
నూతన సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన నిర్మాణానికి సంబంధించిన తుది దశ పనులను వేగవంతంగా పూర్తి చేసి, నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా అన్ని సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు తుది దశకు చేరుకున్న నూతన సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా భవనంలోని వివిధ విభాగాలు, కార్యాలయ గదులు, సమావేశ మందిరాలు, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, అంతర్గత రహదారులు, పార్కింగ్, పచ్చదనం, డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.భవన నిర్మాణానికి సంబంధించిన మిగిలిన పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని, ప్రతి పనిలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలు, అధికారులు, ఉద్యోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.తుది దశ పనులను వేగంగా పూర్తి చేసి నూతన సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి, తహసీల్దార్ విజయభాస్కర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యాసామాగ్రి వితరణ

**- విద్య స్వేచ్ఛ ఫౌండేషన్ కమిటీ వారిని అభినందించిన చిట్యాల గ్రామం విద్యార్థుల పేరెంట్స్**



**నారాయణపేట, జూలై 6**
పేద విద్యార్థుల చదువుకు అండగా నిలవడమే ధ్యేయంగా విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ మరొక ప్రశంసనీయమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మక్తల్ మండల పరిధిలోని చిట్యాల గ్రామంలోగల ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు ఫౌండేషన్ తరపున ఉచితంగా విద్యా సామాగ్రిని (నోట్ పుస్తకాలు, బ్యాగులు, పెన్నులు, పెన్సిళ్లు తదితర వస్తువులను) పంపిణీ చేశారు.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు మరియు విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ ప్రతినిధులు హాజరయ్యారు.?ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ ఒక్క చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతోనే ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులు ఈ సామాగ్రిని సద్వినియోగం చేసుకుని, బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో మరిన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని స్పష్టం చేశారు.?పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ వారి సేవా నిరతిని అభినందిస్తూ, విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యా సామాగ్రిని అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బి వెంకటయ్య గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విధుర్ కుమార్, ఉపాధ్యాయులు అనిల్ కుమార్ శ్రీమతి జ్యోతి శ్రీమతి వరలక్ష్మి లక్ష్మీకాంత్ లతోగ్రామ పెద్దలు పాల్గొన్నారు పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఫౌండేషన్ స్వచ్ఛంద సేవకులు నవీన్ పాల్గొన్నారు.

# నిర్దేశిత డ్రాప్ పాయింట్ల వద్ద పిల్లలను సురక్షితంగా అప్పగించాలి

**- హైదరాబాద్ ట్రాఫిక్-II డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కాజల్ సింగ్**



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 06 (పీపుల్స్ న్యూస్):**
నిర్దేశిత డ్రాప్ పాయింట్ల వద్ద పిల్లలను సురక్షితంగా అప్పగించడంతో సహా అన్ని భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటించాలని హైదరాబాద్ ట్రాఫిక్-×× డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కాజల్ సింగ్ అన్నారు. విద్యార్థుల రవాణా భద్రతను మెరుగుపరచడం, డ్రైవర్ల మద్యం సేవించే అలవాటుపై కఠిన నిబంధనలు , రహదారి భద్రతా ప్రమాణాల అమలుపై పాఠశాల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. పాఠశాల రవాణాలో భద్రతా ప్రమాణాలను బలోపేతం చేయడానికి హైదరాబాద్ ట్రాఫిక్-×× డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కాజల్ సింగ్, గోషామహల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అధికారులతో కలిసి ది స్లేట్ స్కూల్, ఆల్ సెయింట్స్ హైస్కూల్, ఆలివ్ మౌంట్ స్కూల్, సెయింట్ పాల్స్ స్కూల్ , గౌతమ్ మోడల్ స్కూల్ యాజమాన్యాలతో ఒక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ డిసిపి మాట్లాడుతూ సాఫీగా ట్రాఫిక్ ప్రవాహం , ప్రజా రక్షణను నిర్ధారించడానికి హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ చర్యలు తీసుకున్నారు. విద్యార్థులను తీసుకెళ్లే డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ (డ్రంక్ అండ్ డ్రైవ్) పట్టుబడిన ఇటీవలి సంఘటనలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పాఠశాల రవాణా వాహనాల డ్రైవర్లందరికీ విధి నిర్వహణకు ముందే తప్పనిసరిగా బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించాలని స్పష్టం చేశారు. సురక్షితమైన ప్రయాణ పద్ధతులపై తల్లిదండ్రులు, ప్రైవేట్ రవాణా నిర్వాహకులకు అవగాహన కల్పించాలని సూచించారు. పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించకపోవడం, అతివేగం , నిర్లక్ష్యపు డ్రైవింగ్‌ను నిరోధించడం, మద్యం సేవించడాన్ని నిషేధించడం నొక్కి చెప్పారు. దీనిపై పాఠశాల యాజమాన్యాలు సానుకూలంగా స్పందిస్తూ, విద్యార్థుల రవాణా భద్రతను మరింత మెరుగుపరిచేందుకు సిఫార్సు చేసిన భద్రతా చర్యలను అమలు చేయడానికి అవసరమైన చర్యలను ప్రారంభించాయి.

# అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**:- సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**



**రామగుండం,జులై 6 :-**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మరియు వామపక్షాల ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న మహా ధర్నాకు సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్,సిపిఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య,సిపిఐ జిల్లా సమితి సభ్యులు శనిగరపు చంద్రశేఖర్ లు హాజరు కావడం జరిగింది.అనంతరం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన పేదలకు స్థలం కలిగిన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అలాగే ఎలాంటి స్థలం లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలోని పేదలకు ఇండ్లు మంజూరు చేస్తామని చెబుతూనే మరోవైపు ఇందులేని పేదల గుడిసెలు వేసుకుంటే కాంగ్రెస్ వాటిని తొలగించడం దుర్మార్గమైన చర్య అని దీనిపైన రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు.రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదలకు ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ వామపక్షాల ఆధ్వర్యంలో మహా ధర్నా చేపట్టడం,ముట్టడి జరిగిందని తెలిపారు.

# 'వన విహారం, జల వినోదం' హైదరాబాద్‌లోనే - రాజధానిలో త్వరలో పట్టణ ప్రకృతి వనం

**హైదరాబాద్** శివారులో నూతనంగా 'పట్టణ ప్రకృతి వనం' ఏర్పాటు చేయనున్నారు. ఈ అటవీ వనాన్ని శంషాబాద్ విమానాశ్రయం పరిసర ప్రాంతాల్లో 280 ఎకరాల విస్తీర్ణంలో అందుబాటులోకి తీసుకురానున్నారు. నెమళ్లు, కుందేళ్లు, జింకలు, అడవి పిల్లులు, రకరకాల పక్షులు ఈ వనంలోకి రానున్నాయి. పర్యాటకులు సేదతీరడం కోసం పచ్చిక బయళ్లు, చెరువులను నిర్మించనున్నారు. నాలుగైదు నెలల్లో ప్రకృతి వనాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి అధికారులు కార్యాచరణను రూపొందించారు.ఇక్కడ మెట్ల బావులు, ఊట చెరువులు : రాజధానిలో అందమైన అడవిలోకి అడుగుపెట్టినట్లు వాతావరణాన్ని సృష్టించనున్నారు. ఎప్పటి నుంచో ఉన్న మెట్లబావిని ఆధునీకరించారు. ఊట చెరువులను నిర్మించనున్నారు. గతంలో అక్కడ పెద్ద చెరువు ఉండేది. అది రోజులు గడుస్తున్న కొద్దీ ఎండిపోవడం వల్ల చెరువును పునరుద్ధరించనున్నారు. ప్రకృతి ప్రియులు ఎవరైతే ప్రతిరోజు వెళ్లి ధ్యానం చేసుకోవాలనుకుంటారో వారికోసం ప్రత్యేక గదులు నిర్మించనున్నారు. కుటుంబ సభ్యులతో వచ్చిన సందర్శకులకు సాయంత్రం వరకూ ఉండడానికి తాత్కాలిక గదులను అందుబాటులోకి తీసుకురానున్నారు.తెలంగాణకు ఆ రెండు ప్రాంతాలే ఊపిరితిత్తులు : అడవులు పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటును అందిస్తాయి. వన్యప్రాణులకైతే అడవే ఆధారం. అలాంటిది రాష్ట్రంలో అటవీ విస్తీర్ణంలో భారీగా అసమానతలు కనిపిస్తున్నాయి. ములుగు జిల్లా అడుగడుగునా పచ్చదనంతో కళకళలాడుతోంది. కొత్తగూడెంలో భారీ విస్తీర్ణంలో అటవీ ప్రాంతం ఉంది. ప్రస్తుతం ఈ రెండు జిల్లాలే 'తెలంగాణకు ఊపిరితిత్తులు' గా మారాయి. కానీ గద్వాల, కరీంనగర్, హైదరాబాద్? వంటి జిల్లాల్లో మాత్రం పచ్చదనం కోసం వెతుక్కోవాల్సి వస్తుంది."హైదరాబాద్ నగరం కాంక్రీట్ జంగల్?గా మారుతున్న నేపథ్యంలో శివారు ప్రాంతాల్లో అడవులు పెంచాలని దశాబ్దాల క్రితమే అధికారులు నిర్ణయించారు. సాహెబ్?నగర్ నిర్మించనున్నారు. గతంలో అక్కడ పెద్ద చెరువు ఉండేది. అది రోజులు గడుస్తున్న కొద్దీ ఎండిపోవడం వల్ల చెరువును అటవీ డివిజన్ పరిధిలో 280 ఎకరాలను అప్పట్లోనే రంగారెడ్డి జిల్లా కలెక్టర్? అటవీశాఖకు కేటాయించారు. ఆ భూముల్లో పలు కార్యక్రమాల సందర్భంగా మొక్కలు నాటారు. శంషాబాద్?లో విమానాశ్రయం వస్తుందన్న సమాచారంతో కొందరు అటవీ భూములను ఆక్రమించడానికి ప్రయత్నించారు. 2010లో రక్షిత అటవీ ప్రాంతంగా మార్చాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. నాటి నుంచి ప్రయత్నాలు మొదలుపెట్టగా ఇటీవలే రక్షిత అటవీ ప్రాంతంగా ప్రభుత్వం నుంచి గుర్తింపు లభించింది" - జె. ప్రభాకర్, మంఖాల్ ఫారెస్ట్? రేంజ్? అధికారిరాష్ట్రం భౌగోళిక విస్తీర్ణంలో అటవీ ప్రాంతం 24.05 ఉందని అటవీశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన తాజా నివేదికలో తెలిపింది. భూభాగం అటవీ ప్రాంతంలో 71.82 శాతం విస్తీర్ణంలో ములుగు జిల్లా ఉంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 60.95 శాతం అడవులు ఉన్నాయి. నది పరీవాహక ప్రాంతంలో, రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం అధికంగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, కుమురంభీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, నాగర్? కర్నూల్ జిల్లాలు గోదావరి, కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలోనివే.హైదరాబాద్?లో అడవుల పరిస్థితి ఇలా : హైదరాబాద్ వంటి నగరాల్లో ఆధునిక జీవన విధానం, జనాభా పెరుగుదల, పారిశ్రామికీకరణ వల్ల ఎక్కువగా అడవులు క్షీణించిపోతున్నాయి. వాటిని పూర్తిగా లేకుండా చేస్తున్నారు. రాజధాని హైదరాబాద్? భౌగోళిక విస్తీర్ణంలో కేవలం 0.08 భౌగోళిక విస్తీర్ణం 1,12,122 చ.కి.మీ. ఉంది. ఇందులో అటవీ ప్రాంతం 27,688 చ.కి.మీ. ఉంది. అటవీ విస్తీర్ణం అత్యధికంగా ఉన్న జిల్లా భద్రాద్రి కొత్తగూడెం 4,311.38 చ.కి.మీ ఉంటుంది. అత్యల్పంగా ఉన్న జిల్లా హైదరాబాద్? 1.45 చ.కి.మీ. ఉంది. అయితే హైదరాబాద్ లాంటి నగరాల్లో అడవుల విస్తీర్ణాన్ని పెంచాలంటే పట్టణ ప్రకృతి వనాలను నిర్మించాలి.

# ఆర్ఐ తీరు.. అక్రమ జోరు..

- కబ్జా స్థలాలకు గైర్హాజరు..
- ఫిర్యాదు దారులు భేజారు..
- నాడు ఎమ్మార్వో చర్యలు.. నేడు సెటిల్మెంట్..!




**కూకట్ పల్లి : జూలై 06 (పీపుల్స్ న్యూస్)** ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు.. గద్దల్లా వాలిపోతున్నారు అక్రమార్కులు. కోట్ల రూపాయల విలువైన భూమి అన్యాక్రాంతమవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. స్థానిక కూకట్ పల్లి మండల పరిధిలోని, సర్వే నంబరు 336లోని ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతున్న విషయాన్ని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో ఇటీవలే భూమి ఆక్రమణ జరిగిందని ఫిర్యాదుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మార్వో తానే స్వయంగా చర్యలు చేపట్టారు. అక్రమ నిర్మాణాలు నేలమట్టం చేసి, ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కానీ సదరు కబ్జాదారులు ససేమిరా అంటూ మమ్మల్ని చేసేదేమీ లేదు అని, అదే స్థలంలో తిరిగి మళ్ళీ నిర్మాణాలు చేపట్టి వారం రోజులు గడుస్తున్నా, స్థానిక రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు. పట్టించుకోక, పైగా స్థానిక రెవిన్యూ అధికారి, అన్నీ తానే వుండి అక్రమార్కులకు సహకరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంధునిమిత్తమే ఈ అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోలేక పోతున్నారని, త్వరగా న్యాయస్థానం నుండీ స్టే తీసుకోండి అని ఉచిత సలహాలు సూచనలు చేస్తున్నారనే గుసగుసలు గట్టిగానే వినిపిస్తున్నాయి. లేదంటే గతంలో స్వయంగా ఎమ్మార్వో చర్యలు తీసుకొని కూల్చివేతలు జరిపిన చోటే, తిరిగి నిర్మాణాలు చేస్తున్నా, స్థానిక ఆర్ఐ పట్టించుకోకుండా ఉన్నారంటే ఇక్కడ తతంగం అద్దం పడుతోంది. ఇప్పటికైనా రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి, గతంలో కూల్చివేసిన స్థలంలోనే తిరిగి అక్రమ నిర్మాణానికి సహకరిస్తున్న స్థానిక అధికారులపై మరియు కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కబ్జాదారుల నుండీ ప్రభుత్వ భూమిని కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## భారత ఐక్యతకు అంకితమైన మహానేత డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి



**హైదరాబాద్, జూలై 6** హైదరాబాద్ భారత ఐక్యత, సమగ్రత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, గొప్ప విద్యావేత్త డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నరపరాజు రాంచందర్ రావు నాయకత్వం వహించారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, హరీష్ పాల్వాయి, రామారావు పాటిల్, ఎమ్మెల్సీ మల్క కొమరయ్యతో పాటు పలువురు సీనియర్ నాయకులు పాల్గొని డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ సమైక్యత, జాతీయవాదం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళా శక్తి మై వాయిస్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు, బీజేపీ రాష్ట్ర నాయకురాలు ఎన్. హైమారెడ్డి మాట్లాడుతూ "మీ సమస్య -- మా పరిష్కారం" కార్యక్రమం ద్వారా ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన (ప్రీమియం) పథకాన్ని మేడ్చల్ నియోజకవర్గంలోని ప్రజలకు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి చేరవేయడమే తమ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి



**షామీర్పేట్, జూలై 6** శామీర్ పేట్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 41వ వర్ధంతి సందర్భంగా మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా షామీర్పేట్ మండలం దేవరయంజాల్ గ్రామంలో ఘనంగా నివాళులర్పించారు.

జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్. వై. అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సమానత్వం కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో బంగారుగల శంకర్, చంద్రశేఖర్, హరికృష్ణ, మహేందర్, నర్సింగరావు, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొని మహానేతకు ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆశయాలను భావితరాలకు చాటిచెప్పి, సామాజిక సమానత్వ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# భావితరాల కోసం డ్రగ్స్ పై రాజీలేని పోరాటం కొనసాగించాలి

-రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్







**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, జూలై 06 (పీపుల్స్ న్యూస్) :** భావితరాల కోసం డ్రగ్స్ పై రాజీలేని పోరాటం కొనసాగించాలని రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జిల్లా క్రైమ్ సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని పోలీసు అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ జిల్లాలో నమోదైన నేరాలు, గంజాయి కేసులు, సైబర్ నేరాలు, మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాలు, నక్సల్స్ లొంగుబాట్లు, కేసుల దర్యాప్తు పురోగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో 2,296 మంజూరైన పోస్టులకు గాను ప్రస్తుతం 1,926 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా, 365 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. 2023- 2026 మే నెల నాటికి జిల్లాలో 5,632 కేసులు నమోదు కాగా,2686 విచారంలో ఉన్నట్లు 654 కేసుల పైన ఇన్వెస్టిగేషన్ జరుగుతున్నట్టుగా వివరించారు. దొంగతనం కేసుల్లో డిటెక్షన్ రేటు 84.6 శాతంగా నమోదైందని వెల్లడించారు. జిల్లాలో 2014 నుంచి ఇప్పటివరకు జిల్లాలో 899 మంది నక్సల్స్ లొంగు పోయారన్నారు. గంజాయి నియంత్రణలో భాగంగా జిల్లాలో 2026 మే నాటికి 27 కేసులు నమోదు చేసి,1,275 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సరిహద్దుగా ఉండటంతో గంజాయి రవాణాకు ప్రధాన ప్రవేశ ద్వారంగా మారిందన్నారు. గంజాయి సాగు, రవాణా, విక్రయాలపై మరింత కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో మాదకద్రవ్యాల వినియోగం పెరగడం వల్ల యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పంజాబ్‌లో మాదకద్రవ్యాల ప్రభావంతో ఏర్పడిన పరిస్థితులను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, తెలంగాణలో అలాంటి పరిస్థితులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో డ్రగ్స్, గంజాయి రవాణాను సమర్థవంతంగా అరికట్టగలిగితే రాష్ట్రవ్యాప్తంగా మాదకద్రవ్యాల నియంత్రణను మరింత బలోపేతం చేయడం సాధ్యమవుతుందని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం ఒక ప్రధాన పారిశ్రామిక ప్రాంతం కావడంతో నేరాల పై ప్రత్యేక కార్యాచరణ ద్వారా సమర్థవంతంగా నియంత్రించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా 2029 డిసెంబర్ నాటికి తెలంగాణను పూర్తిస్థాయి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు పోలీసు శాఖ కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణలో భాగంగా బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, చెక్‌పోస్టులు తదితర కీలక ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్‌లతో తనిఖీలు ముమ్మరం చేయాలని, డ్రగ్స్ సరఫరా చేసే నెట్వర్క్‌ను దేశంలో లేదా విదేశాల్లో ఎక్కడున్నా గుర్తించి చట్టం ముందు నిలబెట్టాలని ఆదేశించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల తో పాటు ఇటీవల థాయిలాండ్ కూడా ఈ డ్రగ్స్ కు ముఠాను పట్టుకునేందుకు వెళ్లేందుకు అనుమతి ఇచ్చినట్లు వివరించారు. రోడ్డు భద్రత, సైబర్ నేరాల నియంత్రణ, మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించిన డీజీపీ, కేసుల దర్యాప్తు వేగవంతం చేసి సకాలంలో ఛార్జ్‌షీట్లు, సాక్ష్యాధారాలు సమర్పించడం ద్వారా కన్విక్షన్ రేటు పెంచాలని అన్నారు. సీసీటీఎన్ఎస్‌లో కేసులకు సంబంధించిన పూర్తి వివరాలు నమోదు చేయడం ద్వారా విచారణ వేగవంతమై త్వరితగతిన తీర్పులు వచ్చే అవకాశముందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని అవినీతికి ఏమాత్రం అవకాశం ఇవ్వవదని హెచ్చరించారు. ఏసీబీ కేసుల్లో పట్టుపడితే ఉద్యోగం, బంధువుల దగ్గర ఇబ్బందులు పడతామని గుర్తు చేశారు. కెరీర్ను ఉద్యోగాన్ని సరిగ్గా చేసుకోవాలని సూచించారు. సమీక్ష అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల పనితీరును ప్రశంసించిన డీజీపీ, ఇదే నిబద్ధతతో ప్రజలకు సేవలు అందిస్తూ రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిజిపి సి వి ఆనంద్ పాటగా మల్టీజోన్ × ఐజి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఈగల్ ఎస్పీ గిరిధర్, పోలీసు ఉన్నతకారులు, ఎస్ హెచ్ ఓ లు, ఎస్సైలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత అన్న ప్రసాదానికి 1009వ రోజులు




**రామగుండం,జులై 6:-** లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ ఉచిత అల్పాహార వితరణకు సోమవారంతో 1009 రోజులకు చేరింది.రామగుండం లయన్స్ క్లబ్ వారిచే గోదావరిఖని ఓల్డ్ అశోక్ లేబర్ అడ్డా వద్ద నిర్వహిస్తున్న ఉచిత అల్పాహార వితరణ వెయ్యి 9 రోజులకు చేరింది.పద్మశాలి సేవా సంఘం మాజీ అధ్యక్షులు మండల సత్యనారాయణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సత్యనారాయణ భారతి తోపాటు లయన్స్ క్లబ్ అధ్యక్షులు బంక కళావతి, సెక్రెటరీ కజాంపురం జయప్రద, ట్రెజరర్ వడ్లకొండ ఉమారాణి మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ బంక రామస్వామి,కె.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రం లో వర్షపు నీరు. భయాందోళనలు విద్యార్థులు





**చేగుంట, జూలై 06**
చేగుంట పట్టణ కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం-3 లో వర్షపు నీటితో జలమయమైంది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా,కేంద్రం లోని ఆవరణలో పెద్ద ఎత్తున,వరద నీరు నిలిచిపోయింది.దీనితో విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు, దీనిపై అంగన్‌వాడీ టీచర్ సుగుణ ని వివరణ కోరగా కేంద్రం ఆవరణ నీరు నిలిచిపోవడంతో చిన్న పిల్లలు పాఠశాల కు రావడానికి తీవ్ర ఇబ్బందులు, గురిఅవుతూ, భయపడుతున్నారని ,ఈ నీటిని చూసి తల్లిదండ్రులు కూడా పిల్లలను పాఠశాల కు పంపించడానికి పెనుకంజ వేస్తున్నారని అన్నారు,గత 15 రోజుల కింద,వర్షాల వల్ల ప్రక్కన ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న గోడ కూలి, అంగన్వాడి పాఠశాల నల్ల పై పడడం తొ ప్రస్తుతం కేంద్రంలో నల్లా నీరు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో పిల్లలకు సకాలంలో వంట, వండటం కష్టంగా మారిందని వివరించారు. ఈ సమస్యపై ఇప్పటికే సర్పంచ్, అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వరద నీటిని తొలగించి, నల్లా కనెక్షన్‌ను పునరుద్ధరించాలని వారు కోరారు.

# చేగుంటలో జగ్జీవన్ రామ్ వర్ధంతి

**- మహనీయుడి సేవలు చిరస్మరణీయం**
**- ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి ఎర్ర యాదగిరి**





**చేగుంట జూలై 6**
చేగుంట మండలం చేగుంట గ్రామంలో బాబు జగ్జీవన్ వర్ధంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి ఎర్ర యాదగిరి, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి వర్ధంతిని జరుపుకోవడం జరిగింది. వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన గొప్ప వ్యక్తి,సంఘ సంస్కర్త,స్వతంత్ర సమరయోధుడిగా తన జీవితాన్ని దేశానికి అంకితం చేసిన మహనీయుడు, గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్, ఆయన 19 86 జూలై ఆరో తేదీన తుది శ్వాస విడిచారు. అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి ఎర్ర యాదగిరి, ముదిరాజ్ నాయకులు సోమ సత్యనారాయణ,పెండ్యాల నరేందర్, పెండ్యాల రమేష్, షేక్ అక్బర్,బక్క నరేష్ బక్క బాలేష్,ఎర్ర ఎల్లేష్,తదితరులు పాల్గొన్నారు

# ఇసుక వేలంలో భారీ పోటీ... క్యూబిక్ మీటరుకు రూ.920 ధర

**- ఏడుగురి పోటీలో కొత్తూరి శ్రీనివాస్‌కు దక్కిన వేలం**



**జూలై 6** మెదక్ జిల్లా రిపోర్టర్ పి. దుర్గేష్ గౌడ్ ప్రభుత్వ నిబంధనల మేరకు కార్యాలయ ప్రకటన ప్రకారం కుర్తివాడ శివారులోని 300 క్యూబిక్ మీటర్ల ఇసుకను సోమవారం కుర్తివాడ గ్రామపంచాయతీ కార్యాలయంలో బహిరంగ వేలం ద్వారా విక్రయించారు. ఈ వేలంలో మొత్తం ఏడుగురు ఆసక్తి గల వ్యక్తులు పాల్గొన్నారు. పోటీగా సాగిన వేలంలో కుర్తివాడ గ్రామానికి చెందిన కొత్తూరి శ్రీనివాస్ అత్యధికంగా క్యూబిక్ మీటరుకు రూ.920 ధరను కోట్ చేసి, మొత్తం 300 క్యూబిక్ మీటర్ల ఇసుకను దక్కించుకున్నారు. ఈ విషయాన్ని పాపన్నపేట తహసీల్దారు సతీష్ అధికారికంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శరత్, కుర్తివాడ జిపిఓ రాజు, పోలీసు అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రూ. 7.48 లక్షల వంచన కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

**- ధాన్యాలు, పప్పుల సరఫరా పేరిట వ్యాపారికి టోకరా**





**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 06 (పీపుల్స్ న్యూస్) :** నమ్మకంగా పప్పులు, ధాన్యాలు కొనుగోలు చేసి, ఆపై పేమెంట్లు ఇవ్వకుండా రూ. 7,48,367 లు మోసానికి పాల్పడిన ఇద్దరు నిందితులను గోషామహల్ పోలీసులు అరెస్ట్ చేశారు.వివరాల ప్రకారం...... హైదరాబాద్ బేగం బజార్ ఫీల్‌ఖానాకు చెందిన వ్యాపారి శ్రీ రూప్ చంద్ సోలంకి జూలై 5న గోషామహల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ధనలక్ష్మి ట్రేడర్స్ ప్రొప్రైటర్ అకునూరి అశోక్ (60) , అతని డ్రైవర్ ధర్మేంద్ర సింగ్ (25) తో కలిసి త్వరలోనే డబ్బులు చెల్లిస్తామనే తప్పుడు వాగ్దానంతో తనను నమ్మించి, తన వద్ద నుండి పప్పులు, ధాన్యాలు సరఫరా చేయించుకుని మోసగించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు గోషామహల్ పోలీసులు భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 316(5), 316(2) తీ/ష 3(5) కింద క్రైమ్ నంబర్ 242/2026 గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ఇన్‌వాయిస్‌లు, చెక్కులు , బ్యాంక్ రిటర్న్ మెమోలతో కూడిన కీలక పత్రాలను , సాక్ష్యాలను పోలీసులు సేకరించారు. మోసానికి పాల్పడిన ఇద్దరు నిందితులను ఆదివారం అదుపులోకి తీసుకుని, నేరానికి ఉపయోగించిన రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను న్యాయస్థానం ఎదుట హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. వ్యాపారులు, టోకు వర్తకులు , వ్యాపార సంస్థలు ఎవరికైనా క్రెడిట్ (అప్పు) సౌకర్యాలు కల్పించే ముందు ఖచ్చితంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. కస్టమర్ల విశ్వసనీయతను ధృవీకరించుకోవాలని, సరైన ఇన్‌వాయిస్‌లు, చెల్లింపు రికార్డులను నిర్వహించాలని కోరారు. తగిన ధృవీకరణ లేకుండా కేవలం మౌఖిక హామీలు లేదా పోస్ట్-డేటెడ్ చెక్కుల ఆధారంగా వస్తువులను సరఫరా చేయవద్దని హెచ్చరించారు. వ్యాపార లావాదేవీలలో ఎలాంటి మోసం లేదా అనుమానాస్పద పరిస్థితులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాలని, సకాలంలో సమాచారం అందించడం వల్ల మరికొందరు వ్యాపారులు ఇలాంటి మోసాల బారిన పడకుండా కాపాడవచ్చని తెలిపారు.గోల్కొండ జోన్ డిసిపి జె. రాఘవేందర్ రెడ్డి, గోషామహల్ డివిజన్ ఏసీపీ కె. చంద్రశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో గోషామహల్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ బి. శ్రవణ్ కుమార్ , సిబ్బంది ఈ కేసును సమర్థవంతంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేశారు.

# ట్రాఫిక్‌ను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి

**సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్‌ప్రీత్ సింగ్**











**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 06 (పీపుల్స్ న్యూస్) :** వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ట్రాఫిక్‌ను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. సోమవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో ట్రాఫిక్ నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సైబరాబాద్ ట్రాఫిక్‌ను మరింత సులభతరం చేయడం, ప్రజలకు అంతరాయం లేకుండా సాఫీగా రాకపోకలు సాగేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే వాటర్ లాగింగ్ ప్రాంతాల్లో పెండింగ్ పనులను సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. రాంగ్ రూట్ ప్రయాణాలు, ప్రమాదకర డ్రైవింగ్‌పై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫ్రీ లెఫ్ట్‌ల వద్ద వాహనాల నిలుపుదలను నివారించి ట్రాఫిక్ నిరంతరాయంగా కొనసాగేలా చూడాలని, యూ-టర్న్ల వద్ద ట్రాఫిక్ ఫ్రీ మూవ్‌మెంట్‌కు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశం అనంతరం జాయింట్ సీపీ గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలు, బాటిల్‌నెక్ పాయింట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి విలేజ్, రాడిసన్ జంక్షన్, ఏఎంబీ మాల్ జంక్షన్, కొత్తగూడ జంక్షన్, అంజయ్యనగర్, లేబర్ అడ్డా ప్రాంతాలను సందర్శించి ట్రాఫిక్ పరిస్థితులను సమీక్షించారు. పరిశీలన సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీకి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు., ముఖ్యంగా బాటిల్‌నెక్ ప్రాంతాల్లో శాశ్వత పరిష్కారాల కోసం కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కేబుల్ బ్రిడ్జి నుంచి ఐకియా ఫ్లైఓవర్ వరకు ఉన్న రెగ్యులర్ “వీఐపీ, వీవీఐపీ” మార్గాన్ని పరిశీలించి ట్రాఫిక్ ప్రవాహం, సిగ్నల్ నిర్వహణ, జంక్షన్ల వద్ద తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.పోలీస్ ఉన్నతాధికారులు, ట్రాఫిక్ ఎస్‌హెచ్‌వోలు, సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేస్తూ రోడ్లపై నిరంతరం అందుబాటులో ఉండాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించి వాటిని పరిష్కరించాలని జాయింట్ సీపీ ఆదేశించారు. ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ప్రజల సౌకర్యం, సురక్షిత ప్రయాణమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.ఈ సమావేశం , క్షేత్రస్థాయి పరిశీలనలో ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిని రెడ్డి, ట్రాఫిక్-1 డీసీపీ ఎస్. రవికుమార్, అదనపు డీసీపీ ట్రాఫిక్-1 జి. హనుమంతరావు, ఏడీసీపీలు, ఏసీపీలు, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని అన్ని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోలు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.


# అసహజ లైంగిక దాడి కేసులో నిందితుడికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 06 (పీపుల్స్ న్యూస్) :** భార్యపై అసహజ లైంగిక దాడికి , వేధింపులకు పాల్పడిన కేసులో నిందితుడికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష , జరిమానా విధిస్తూ హైదరాబాద్ ఐదవ అదనపు సెషన్స్ న్యాయస్థానం కీలక తీర్పు వెల్లడించింది. వివరాల ప్రకారం... బాధితురాలు లతా బిరాదార్‌కు నిందితుడు రామ్ బిరాదార్‌తో వివాహం జరిగింది. వివాహం అనంతరం బాధితురాలు గర్భం దాల్చగా, నిందితుడు ఆమెను శారీరకంగా వేధిస్తూ కడుపుపై కొట్టేవాడు. అంతేకాకుండా, వైవాహిక జీవితంలో ఆమె ఇష్టానికి విరుద్ధంగా నిరంతరం అసహజ లైంగిక దాడికి పాల్పడుతూ తీవ్రంగా వేధించేవాడు. దీనిపై బాధితురాలు ఫిర్యాదు మేరకు బహదూర్‌పురా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బహదూర్‌పురా పోలీసులు ఈ కేసుపై సమగ్రంగా దర్యాప్తు జరిపి, న్యాయస్థానంలో పక్కా ఆధారాలతో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన ఐదవ అదనపు సెషన్స్ జడ్జి కె. అజేష్ కుమార్, నిందితుడు రామ్ బిరాదార్‌ను దోషిగా నిర్ధారిస్తూ 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 5,000/- జరిమానా (జరిమానా చెల్లించని పక్షంలో మరో 3 నెలల సాధారణ జైలు శిక్ష విధించారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ అయేషా రఫత్ పోలీస్ శాఖ తరపున వాదనలు వినిపించారు. నాటి బహదూర్‌పురా ఎస్.హెచ్.ఓ, ప్రస్తుత కాలాపత్తార్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ ఖలీల్ పాషా ఈ కేసు దర్యాప్తును పర్యవేక్షించగా, కోర్టు డ్యూటీ అధికారులు ఎ. మహేష్, మహేందర్ రెడ్డి మరియు సమన్స్ అధికారి షేక్ బాబా సాక్ష్యులను సకాలంలో హాజరుపరిచి కేసు విజయంలో కీలక పాత్ర పోషించారు. పక్కా ప్రణాళికతో దర్యాప్తు జరిపి, నిందితుడికి శిక్ష పడేలా చేసిన బహదూర్‌పురా పోలీస్ బృందాన్ని రాజేంద్రనగర్ జోన్ డిసిపి ఎస్. శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రపంచంలోనే అరుదైన అష్టముఖ శివలింగం- మందసౌర్ పశుపతినాథ్ ఆలయాన్ని దర్శిస్తే ఆయురారోగ్య ఐశ్వర్యాలు మీ సొంతం!



ఆపదలో ఉన్న భక్తులను సదా ఆదుకునే శివయ్యను భోళాశంకరుడని, ఆపద్భావం ధవుడని అంటారు. ఒక చెంబుడు నీళ్లతో అభిషేకం జరిపిస్తే చాలు కరుణించి కనకవర్షం కురిపించే శివయ్య స్వయంభువుగా వెలసిన ఆలయాలు దేశంలో అనేకం ఉన్నాయి. అలాంటి వాటిల్లో అతి ప్రాచీనమైన శివాలయం గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

### అష్టముఖ లింగం

సాధారణంగా శివుడు లింగ రూపంలో దర్శనమిస్తాడు. భారత దేశంలో అతి తక్కువ చోట్ల మాత్రమే విగ్రహ రూపంలో మనకు దర్శనమిస్తాడు. అయితే మన దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అరుదుగా 8 ముఖాలతో శివుడు దర్శనమిచ్చే చోటు ఒకే ఒక దగ్గర ఉంది. ఈ 'అష్ట ముఖ' అంటే 8 ముఖాలు కలిగిన లింగమయ్యను దర్శిం చుకు ంటే ఐశ్వర్యం సిద్ధిస్తుందనేది భక్తుల విశ్వాసం.

### మందసౌర్ పశుపతినాథ్!

మధ్యప్రదేశ్‌లోని మందసౌర్ పశుపతినాథ్ ఆలయం, శివనా నదీ తీరాన కొలువై ఉన్న అరుదైన 'అష్టముఖి' అనగా 8 ముఖాలు కలిగిన శివలింగానికి ప్రపంచ ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయంలోని శివలింగం ముదురు రాగి రంగులో ఉండే ఒకే రాతితో చెక్కారు. 4,600 కిలోల బరువు, 11.25 అడుగుల ఎత్తు కలిగిన ఈ విగ్రహం రెండు వరుసల్లో చెక్కి ఉంటుంది.

### అష్టముఖ శివలింగం

దేశంలో ఎక్కడ లేని విధంగా ఈ ఆలయంలో శివలింగం 8 ముఖాలను కలిగి ఉంటుంది. ఇదే ఈ ఆలయంలోని ప్రత్యేకత. పై వరుసలోని నాలుగు ముఖాలు అత్యంత సున్నితంగా, శివుని బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు ఉండే వివిధ దశలను స్పష్టంగా ప్రతిబింబించేలా ఉంటాయి. కాగా, కింది వరుసలోని నాలుగు ముఖాలు మాత్రం అసంపూర్ణంగా లేదా పాక్షికంగా మాత్రమే దర్శనమిస్తాయి. ప్రతి ముఖంపై మూడో కన్ను కనిపించే ముఖాలకు మాత్రం తెరలు ఉంటాయి. అలాగే ప్రతి ముఖం అపారమైన శిరోజాలను కలిగి ఉంది. ఈ అష్టముఖ శివలింగాన్ని దర్శించగానే మనసంతా భక్తి భావంతో నిండిపోతుంది.

### అష్టమూర్తి తత్వానికి ప్రతీక!

మందసౌర్ పశుపతినాథ్ ఆలయంలో గర్భాలయంలో వెలసిన ఈ శివలింగ మహేశ్వరుని అష్టమూర్తి తత్వానికి ప్రతీకగా భావిస్తారు. ఈ 8 ముఖాలు శివుని 8 రూపాలను, భవ, పశుపతి, మహాదేవ, ఈశాన, రుద్ర, శర్వ, ఉగ్ర, అశని అనే ఎనిమిది తత్వాలను సూచిస్తాయి.

### స్వయంభువు లింగం వెనుక గాథ

ఈ క్షేత్రంలో వెలసిన భారీ శివలింగం మానవ నిర్మితం కాదు. శివనా నదిలో ఒక ఆవు ప్రతిరోజూ ఒక నిర్దిష్ట ప్రదేశంలో పాలు ఇవ్వడం ఆపేయడాన్ని గమనించిన 'పుణ్య దాస' అనే గొర్రెల కాపరికి, నదీ గర్భంలో ఉన్న ఈ లింగం అద్భుత రీతిలో లభించింది.

### గుప్త సామ్రాజ్య కాలం నాటిది

పురావస్తు అంచనాల ప్రకారం, ఈ శివలింగం గుప్త సామ్రాజ్య కాలానికి అంటే క్రీ.శ. 5వ-- 6వ శతాబ్దం చెందినదిగా ఆలయ చరిత్ర ద్వారా తెలుస్తోంది. దీనిని ఔలికర్ వంశానికి చెందిన యశోవర్మన్ రాజు భావిస్తారు.

### శివుని పాదాలను అభిషేకించి గంగ

భారీ వర్షాల సమయంలో శివనా నది నీటి మట్టం పెరిగి శివలింగ పాదాలను తాకుతుంది. భక్తులు దీనిని ఆ నది దేవునికి సమర్పించే నిరంతర 'అభిషేకం'గా భావిస్తారు. ఆలయ శిఖరంపై 100 కిలోల బరువున్న బంగారు పూత పూసిన కలశం ఉంటుంది, అందుచేతే ఈ ఆలయాన్ని అల్లంత దూరం నుంచే సులభంగా గుర్తించవచ్చు.

### దర్శన ఫలం

ప్రపంచం నలుమూలల నుంచి ఈ విగ్రహ దర్శనం కోసం ప్రజలు ఎంతో భక్తిభావంతో ఇక్కడకు వస్తుంటారు. దీని వల్ల నిత్యం ఈ దేవాలయం శివ భక్తులతో కిటకిటలాడుతూ ఉంటుంది. శివుడికి ఇష్టమైన బిల్వపత్రాలతో ఇక్కడ పూజలు నిర్వహిస్తారు. ఈ ఆలయాన్ని దర్శించడం వల్ల సమస్త పాపాలు తొలగిపోయి, మోక్షం లభిస్తుందని భక్తుల ప్రగాఢ నమ్మకం.

### ఇతర ఉపాలయాలు

ఈ దేవాలయ ప్రాంగణంలో గణపతి, పార్వతి, కార్తికేయ, గంగ, విష్ణు, లక్ష్మి తదితర దేవతా మూర్తులతో పాటు ఆది శంకరాచార్యుల విగ్రహం కూడా ఉంది. అష్టముఖ శివుడిని దర్శించుకున్న తర్వాత భక్తులు చాలా మంది ఈ దేవతా మూర్తుల విగ్రహాలను కూడా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. శివరాత్రి, శ్రావణ మాసం వంటి పర్వదినాల్లో ఇక్కడ పూజలు, ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయి. సాధారణ రోజులతో పోలిస్తే ఈ సమయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. అత్యంత అరుదైన ఈ ఆలయాన్ని దర్శించడం వల్ల ఐశ్వర్యం సిద్ధిస్తుందని విశ్వాసం. మనం

# బిర్లా మందిర్‌కు 50 ఏళ్లు పూర్తి- హుస్సేన్ సాగర్ ఒడ్డున వెన్నెలలా మెరిసే ఆలయ విశేషాలివే!



తెల్లని పాలరాతి మందిరంలో వెలసిన శ్రీ వేంకటేశ్వరుని దర్శనం పాలకడలిలో శేషతల్పంపై శయనించే శ్రీ మహావిష్ణువును తలపిస్తుంది. హుస్సేన్ సాగర్ ఒడ్డున వెలసిన ఈ బిర్లామందిర్ భాగ్యనగరానికి తలమానిక ంగా నిలుస్తోంది. అతి ప్రాచీనమైన ఈ ఆలయం ఈ ఏడాదితో 50 వసంతాలు పూర్తి చేసుకుని స్వర్ణోత్సవ సంబరాలు జరుపుకొం టున్న నేపథ్యంలో బిర్లా మందిర్ విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

### బిర్లా మందిర్!

హైదరాబాదుకు వచ్చినవారు బిర్లామందిర్ చూడకుండా వెనుతిరిగి వెళ్లరు! నిజానికి ఇది ఒక ఆలయం మాత్రమే కాదు భాగ్యనగర ప్రజల భావోద్వేగం. పగటిపూట చూస్తే పండువెన్నెలను తలపిస్తూ, మూర్తీభవించిన వెన్నెల రాశిలా దర్శనమిచ్చే బిర్లామందిర్ రాత్రి వేళ మిరుమిట్లు గొలిపే విద్యుద్దీప కాంతులతో అబ్బురపరుస్తుంది. ఇక్కడ ఆలయ విశేషాలు తెలుసుకునే ముందు అసలు భాగ్యనగరంలో బిర్లామందిర్ రూపుదిద్దుకోవడం వెనుక ఉన్న చరిత్ర గురించి తెలుసుకుందాం.

### బిర్లామందిర్ చరిత్ర

ఎన్నో సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతూ ప్రసిద్ధి చెందిన హిందుస్థాన్ ఛారిటీ ట్రస్ట్ దేశవ్యాప్తంగా బాలాజీ ఆలయాలు నిర్మించాలనే సత్సంకల్పంతో బిర్లా ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసింది. ఆ విధంగా బిర్లా ఫౌండేషన్ దేశవ్యాప్తంగా పలు ప్రదేశాల్లో దాదాపు 35 బాలాజీ ఆలయాలను నిర్మించింది. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ఈ ఆలయాల్లో మొదటిది దేశ దిల్లీలో ఉంటే, రెండోది మన భాగ్యనగరంలో ఉండడం మన భాగ్యం!

### నగరం నడిబొడ్డున

హైదరాబాద్ నగరం నడిబొడ్డున 280 అడుగుల ఎత్తున ఉన్న కాలాపహాడ్ అనే కొండపైన 1966లో బిర్లామందిర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అయితే ఆలయ నిర్మాణం పూర్తి కావడానికి దాదాపు 10 సంవత్సరాల సుదీర్ఘ సమయం పట్టింది. అచ్చమైన, స్వచ్ఛమైన పాలరాతితో నిర్మించిన బిర్లామందిర్ నిర్మాణంలో సుమారు 2 వేల టన్నుల పాలరాతి వాడారని ఆలయ చరిత్ర ద్వారా తెలుస్తోంది. పాలరాతికి ప్రసిద్ధి చెందిన రాజస్థాన్ నుంచి వచ్చిన పలరాతితోనే మొత్తం ఆలయాన్ని నిర్మించారు. మూలవిరాట్ దివ్య విగ్రహం రూపుదిద్దుకుంది ఇలాబిర్లామందిర్ గర్భాలయంలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి విగహాన్ని చూస్తే తిరుమల వెంకన్నను దర్శించిన అనుభూతి కలుగుతుంది. గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో దొరికే నల్లరాతి శిలతో, ప్రసిద్ధ శిల్పకళా నిపుణుడు గణపతి స్థపతి స్వామివారి దివ్య విగ్రహాన్ని తయారు చేయడం విశేషం. జీవకళ ఉట్టిపడేలా దర్శనమిచ్చే శ్రీనివాసుని విగ్రహం తయారీకి, ఆలయ నిర్మాణానికి సుమారు 10 సంవత్సరాల సమయం పట్టింది. 1976 లో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి అమృత హస్తాల మీదుగా స్వామి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట జరిగింది. ఆనాటి నుంచి ఎందరో భక్తులు బిర్లామందిర్ సందర్శించి తరిస్తున్నారు.

ఉత్తర దక్షిణాది మేలు కలయికతో నిర్మాణశైలి బిర్లామందిర్ ఆలయ నిర్మాణ శైలి ఉత్తర దక్షిణ ఆలయ నిర్మాణాల శైలి మేళవింపుతో కనిపిస్తుంది. ఆలయ రాజగోపురం, గరుడ మందిరం తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణశైలిని పోలివుంటే, ముఖ మండపం, మధ్య మండపం, విమాన గోపురం పూరి జగన్నాథ స్వామి ఆలయ నిర్మాణ శైలిని పోలి ఉండడం విశేషం. మండపం పైకప్పు రాజస్థాన్?లోని మౌంట్ అబూ శిఖరాన్ని తలపిస్తుంది.

### ఆలయ విశేషాలు

కొండపై వెలసిన శ్రీనివాసుని దర్శించుకోవడానికి మెట్ల మార్గంలో వస్తున్న భక్తులకు ముందుగా శ్రీకృష్ణుని నల్లరాతి విగ్రహం ఆహ్వానం పలుకుతుంది. అలాగే కొంచెం ముందుకు మధ్య మండపం, విమాన గోపురం పూరి వెళ్లగానే గణపతి, శివపార్వతుల ఉపాలయాలు దర్శనమిస్తాయి.

### స్వయంభు హనుమ

బిర్లామందిర్ ఆలయ నిర్మాణం సమయంలో ఈ ప్రాంతంలో లభించిన హనుమ విగ్రహాన్ని అలాగే ఇక్కడ ప్రతిష్టించారు. అందుకే ఇక్కడ హనుమను స్వయంభువుగా కొలుస్తారు.

### శ్రీనివాసుని దివ్య దర్శనం

ప్రకృతి అందాలు తిలకిస్తూ పాలరాతి మెట్లు ఎక్కి జయ విజయులను దాటుకుని గర్భాలయంలో వెలసిన శ్రీనివాసుని దర్శించగానే భక్తులు అనిర్వచనీయమైన దివ్యానుభూతికి లోనవుతారు. దాదాపు 11 అడుగుల నిలువెత్తు విగ్రహంగా, నుదుట వజ్రాన్ని ధరించిన వేంకటేశ్వరుడు భక్తుల పాలిట కొంగుబంగారమై విరాజిల్లుతున్నాడు. స్వామికి ఇరువైపులా ఆండాళ్, పద్మావతి దేవి కొలువై ఉండగా స్వామికి ఎదురుగా ముకుళిత హస్తాలతో గరుడుడు దర్శనమిస్తాడు. ప్రధాన ఆలయానికి ఎదురుగా 45 అడుగుల ధ్వజస్తంభం, ఆలయ గోడలపై రామాయణ, మహాభారత ఘట్టాలకు సంబంధించిన చిత్రాలు దర్శించుకోవచ్చు.

### పూజోత్సవాలు

బిర్లామందిర్?లో పూజలన్నీ పాంచరాత్ర ఆగమ శాస్త్రానుసారంగా జరుగుతాయి. ఉదయాన్నే స్వామికి సుప్రభాత సేవతో మొదలయ్యే పూజలు రాత్రి ఏకాంతసేవతో ముగుస్తాయి. ప్రతి శుక్రవారం అభిషేకం, ఆశ్వయుజ మాసంలో బ్రహ్మోత్సవాలు తిరుమల తరహాలో నిర్వహిస్తారు. ప్రతి మాసంలో వచ్చే స్వామి వారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం రోజు ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఇక వైకుంఠ ఏకాదశి, జన్మాష్టమి వంటి పర్వదినాలు విశేషంగా జరుపుతారు. భక్తుల పేరిట పూజలు జరపని ఏకైక ఆలయంబిర్లామందిర్ నిర్మించినప్పటి నుంచి ఇప్పటి వరకు భక్తుల పేరిట ఎలాంటి అర్చనలు, పూజలు జరపలేదు. రోజూ స్వామికి చేసే సేవలన్నీ లోకకల్యాణం కోసమేనని, ఆలయ నిర్మాణం నుంచి ఇదే సంప్రదాయం కొనసాగుతోందని అర్చకులు చెబుతారు. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ ఆలయాన్ని నిర్మించిన బిర్లా కుటుంబీకుల పేరుమీద కూడా ఈ 50 ఏళ్లలో ఒక్కరోజు కూడా పూజ చేయలేదంటే ఆశ్చర్యం కలుగుతుంది. ఉత్సవప్రియుడైన శ్రీనివాసుడు తాను జరిపించుకునే ఉత్సవాలని లోకకల్యాణం కోసమే కాబట్టి ఇక భక్తుల పేరిట ప్రత్యేక పూజలు అవసరం లేదని అంటారు.


భాగ్యనగరంలోని నాంపల్లి రైల్వే స్టేషన్ నుంచి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ఆలయాన్ని భక్తులు తరచుగా దర్శిస్తుంటారు. బిర్లామందిర్ ఇక్కడ ఉండడం భాగ్యనగర వాసుల భాగ్యం. మనం కూడా వీలున్నప్పుడు బిర్లామందిర్ సందర్శించి ఆధ్యాత్మిక ప్రశాంతత పొందుదాం.

### ఓం నమో వేంకటేశాయ!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# ఆముదం - కొబ్బరి నూనె - పిల్లల్లో జుట్టు పెరగటానికి ఏది మంచిది?

కొందరు పిల్లల్లో జుట్టు చాలా నెమ్మదిగా పెరుగుతుంటుంది. ఇది తల్లులకు సహజంగానే కొంత ఆందోళన కలిగిస్తుంది. తమ పిల్లల జుట్టు ఆరోగ్యంగా, ఒత్తుగా పెరగడానికి ఏ నూనె వాడితే బాగుంటుందా అని ఆలోచిస్తుంటారు. సంప్రదాయపరంగా ఆముదం, కొబ్బరి నూనె అత్యంత ప్రజాదరణ పొందినవి. ఇవి జుట్టు కుదుళ్లను బలోపేతం చేయడం, స్కాల్ప్?ను హైడ్రేట్?గా ఉంచడం, చుండ్రు సమస్యలను తగ్గించడంతోపాటు జుట్టు వేగంగా పెరగడానికి.. ఈ రెండు నూనెలు వాటికవే ప్రత్యేకమైన ప్రయోజనాలను కలిగి ఉన్నాయంటున్నారు నిపుణులు. మరి, ఈ రెండింటిలో పిల్లల జుట్టుకు ఏది మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం!ఆముదం ప్రయోజ నాలు : ఇందులో 'రిసినోలిక్ యాసిడ్' పుష్కలం గా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇది యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు కలిగి ఉంటుందంటున్నారు. ఆముదం స్కాల్ప్?లో రక్త ప్రసరణ మెరుగు పరచడానికి సహాయపడుతుందని తెలియజేస్తు న్నారు. అలాగే, ఇది జుట్టు రాలడానికి కారణ మయ్యే స్కాల్ప్ ఇన్ఫెక్షన్లను నివారిస్తుందట. ఈ క్రమంలో ఆముదంతో తలకు మసాజ్ చేయడం వల్ల స్కాల్ప్?కు అవసరమైన తేమ అందుతుందని, జుట్టు కుదుళ్లు బలంగా మారుతాయంటున్నారు. అంతేకాదు, జుట్టు రాలిపోయే సమస్య తగ్గి, వేగంగా పెరుగుతు ందని సూచిస్తున్నారు. ఆముదం నూనెలో ఉండే రిసినోలిక్ ఆమ్లం, దాని ఉత్పన్నాలు తేమను అందించే గుణాన్ని కలిగి ఉంటాయని పేర్కొంది.టీనేజర్ల ఆలోచనలను పేరెంట్స్ – తల్లిదండ్రుల ప్రేమను పిల్లలు అర్థం చేసుకుంటే అన్నీ హ్యాపీడేసే!కొబ్బరి నూనె ప్రయోజనాలు : ఇది కూడా ఒక శక్తివంతమైన ఆయుర్వేద ఔషధం. ఇందులో ఉండే ఫ్యాటీ యాసిడ్స్ స్కాల్ఫ్?కు, జుట్టుకు మంచి పోషణను అందిస్తా యంటున్నారు నిపుణులు. ఆముదం లాగే, ఈ సహజ నూనెలో కూడా యాంట్రీ మైక్రోబయల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయని చెబుతున్నారు. ఇవి ఇన్ఫెక్షన్లను, చుండ్రును నివారిస్తాయని తెలియజేస్తున్నారు.



కొబ్బరినూనెతో తలపై బాగా మసాజ్ చేయడం వల్ల పొడిబారిన, చిక్కుబడిన జుట్టుకు తేమ అందుతుందని పేర్కొంటున్నారు. ఈ నూనెను క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల జుట్టు ఆకృతి మెరుగుపడటంతో పాటు సహజమైన మెరుపు వస్తుందని వివరిస్తున్నారు. కొబ్బరి నూనె వెంట్రుకలపై ఒక రక్షణ పొరను ఏర్పరిచి, క్యూటికల్ (వెంట్రుక పైపొర)ను మూసివేయడం ద్వారా తేమను నిలిపి ఏది బెస్ట్ : ఈ రెండు నూనెలు జుట్టు పెరుగుదలకు సహాయపడతాయి. కానీ, వేర్వేరు రకాలుగా పనిచేస్తాయంటున్నారు నిపుణులు. ఆముదం స్కాల్ప్ తేమను కాపాడుతుందని తెలియజేస్తున్నారు. అదే కొబ్బరి నూనె అయితే జుట్టులోకి చొచ్చుకుపోయి లోపల నుంచి బలాన్ని ఇస్తుందని అంటున్నారు. అందుకే, వీటిని కలిపి వాడితే ఎక్కువ ప్రయోజనం పొందవచ్చని సూచిస్తున్నారు.ఎలా వాడాలి : ఆముదం నూనెను కొద్దిగా వేడి చేసి, ఇతర తేలికపాటి నూనెలతో కలిపి తలకు మసాజ్ చేసి కనీసం 30 నిమిషాల పాటు ఉంచుకోవాలంటున్నారు నిపుణులు. ఈ విధంగానే కొబ్బరి నూనెను కూడా కొద్దిగా వేడి చేసి జుట్టు చివరల వరకు అప్లై చేసి అరగంట పాటు ఉంచి తలస్నానం చేస్తే సరిపోతుందని సూచిస్తున్నారు. ఈ రెండింటినీ సరిగ్గా వాడితే పిల్లల్లో జుట్టు సమస్యలు తగ్గి, సహజమైన మెరుపుతో స్కాల్ప్ తేమను కాపాడుతుందని తెలియజేస్తున్నారు. అదే కొబ్బరి నూనె అయితే జుట్టులోకి చొచ్చుకుపోయి లోపల నుంచి బలాన్ని ఇస్తుందని అంటున్నారు. అందుకే, వీటిని కలిపి వాడితే ఎక్కువ ప్రయోజనం పొందవచ్చని సూచిస్తున్నారు.ఎలా వాడాలి : ఆముదం నూనెను కొద్దిగా వేడి చేసి, ఇతర తేలికపాటి నూనెలతో కలిపి తలకు మసాజ్ చేసి కనీసం 30 నిమిషాల పాటు ఉంచుకోవాలంటున్నారు నిపుణులు. ఈ విధంగానే కొబ్బరి నూనెను కూడా కొద్దిగా వేడి చేసి జుట్టు చివరల వరకు అప్లై చేసి అరగంట ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొంటున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ఈ మొక్కలతో ఇల్లు చల్లగా ఉంటుందట

ఇప్పుడు బయట ఎండ మండిపోతోంది. ఇంట్లోనూ ఉక్కపోత తప్పట్లేదు. దీన్ని నుంచి ఉపశమనం పొందడానికి ఏసీలను తెగ వాడేస్తున్నాం. అలా వాడటం అనేక ఆరోగ్య సమస్యలకు కారణం కావొచ్చుంటున్నారు నిపుణులు. దీనికి పరిష్కారంగా ఇంట్లోనే కొన్ని రకాల మొక్కల్ని పెంచుకుంటే గాలి శుద్ధి, ఆహ్లాదకర వాతావరణంతో పాటు చల్లగా కూడా ఉంటుందని సూచిస్తున్నారు. ఈ క్రమంలో ఇంట్లో ఎలాంటి పెంచుకుంటే మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం!కలబంద : ఎండా కాలంలో ఇంట్లో కలబంద మొక్కల పెంపకం ప్రయోజనకరంగా ఉంటుంది. కేశ సంరక్షణకు, చర్మ సౌందర్యానికి ఉపయోగపడే కలబంద. గది ఉష్ణోగ్రతలను క్రమబద్ధీకరించడంలోనూ ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు.వెదురు పామ్ : ఈ మొక్కలు కాంతి తక్కువ ఉన్న పరిస్థితుల్లోనూ పెరుగుతాయి. కాలుష్యాన్ని తొలగించి గాలి తాజాగా, చల్లగా ఉండేలా చేస్తాయి.మీ ఇంట్లో ఇద్దరు పిల్లలున్నారా? – మీరు ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే!బేబీ రబ్బర్ : ఇంట్లో పెంచుకునే అందమైన మొక్కల్లో బేబీ రబ్బర్ ఒకటి. ఈ మొక్కలు గాలిలో టాక్సిన్లు తొలగించి, నాణ్యతను మెరుగుపరిచి వాతావరణాన్ని చల్లగా ఉంచుతాయి. చిన్నగా ఉంటుంది. కాబట్టి, దీన్ని ఇంట్లో ఎక్కడైనా సులభంగా పెంచుకోవచ్చు. రోజూ నీరు పోయాల్సిన అవసరం లేదు. 2010లో టెక్సాస్ ఎ అండ్ ఎం యూనివర్సిటీ అధ్యయనం ప్రకారం, బేబీ రబ్బరు మొక్కలు



కార్బన్?డయాక్సైడ్ స్థాయిలను తగ్గించడంలో, ఇంట్లో గాలి నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి.ఇంట్లో ఉండే పచ్చని మొక్కలను చూడడం వల్ల కంటికి ప్రశాంతత కలిగి మనసు ఎంతో ఆహ్లాదంగా ఉంటుంది. ఈ మొక్కల్ని వారంలో నాలుగు రోజులు ఇంట్లో, రెండు రోజులు ఆరు బయట పెడితే ఎక్కువ కాలం ఉంటాయి. – ఎం. శ్రీధర్, ఉద్యాన శాఖ, అసిస్టెంట్ డైరెక్టర్

ఫైకస్ : దీన్ని చిన్నపాటి కుండీ లేదా తొట్టెలో ఇంట్లోనే పెంచుకోవచ్చు. ఈ మొక్క గాలిని శు ద్ధి చేస్తుంది. ఫార్మాల్డి హైడ్, బెంజీన్, ట్రైక్లోరో ఎథిలీన్ వంటి గాలిలోని కాలుష్యాలను తొలగించడంతో పాటు వేడిని తగ్గించడంలో సాయపడుతుంది.లెమన్?గ్రాస్ : ఆక్సిజన్?తో పాటు యాంటీ ఆక్సిడెంట్లకు గొప్పగా పని చేస్తాయి. ఇవి గాలిని శుద్ధిచేసి పరిసరాలు తాజాగా ఉండేందుకు తోడ్పడతాయి.

ఫెర్న్ : ఎండాకాలంలో ఇంటిని చల్లగా ఉంచగల మొక్క ఇది. నిండా ఆకులతో కనువిందు చేసే ఫెర్న్ గాలిలో తేమను నిలిపే గుణం కలిగి ఉంటుంది. గాలిలోని కార్బన్?డయాక్సైడ్?ను గ్రహించి ఆక్సిజన్?ను విడుదల చేస్తుంది. ఇంట్లో గాలి నాణ్యతను వె ం ో ం గ ం వ ో చ ో డ ో ం లో న వా సహాయపడుతుంది.స్నేక్ ప్లాంట్ : ఈ మొక్కలు ఫార్మాల్డిహైడ్, బెంజీన్ వంటి టాక్సిన్లను తొలగించడంతో ఇంట్లో గాలి శుభ్రపడుతుంది. ఇది రాత్రిపూట ఆక్సిజన్?ను విడుదల చేస్తుంది.స్పైడర్ ప్లాంట్ : గాలిలో ఉండే కార్బన్?డయాక్సైడ్, ఫార్మాల్డి హైడ్?లను తొలగించడంలో స్పైడర్ ప్లాంట్?లు ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఇవి గాలిలో తేమను జోడించి ఇల్లంతా చల్లగా ఉండేలా చేస్తాయట.తులసి : తులసి ఇంట్లోని కార్బన్?డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికరమైన కాలుష్య కారకాలను గ్రహించి గాలిని శుద్ధి చేస్తుంది. ఇది రోజులో సుమారు 20 గంటల వరకు ఆక్సిజన్?ను విడుదల చేస్తుంది.

# కూకట్‌పల్లి వెల్‌నెస్ సెంటర్‌లో రోగుల అవస్థలు

- బాధ్యతాయుతమైన పర్యవేక్షణ లోపం
- కరెంట్ కోతతో కుప్పకూలుతున్న వైద్య సేవలు
- విద్యుత్ లేక ఓపీ స్లిప్‌ల జారీ నిలిచిపోవడంతో గంటల తరబడి రోగుల నిరీక్షణ
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయని అధికారుల నిర్లక్ష్యం
- మందుల కొరతతో ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో అసంతృప్తి





**కూకట్‌పల్లి : జూలై 06 (పీపుల్స్ న్యూస్ )** ప్రభుత్వ ఆసుపత్రులు, వెల్‌నెస్ సెంటర్లు ప్రజలకు సత్వర వైద్య సేవలు అందించాల్సిన కేంద్రాలుగా ఉండాలి. అయితే కూకట్‌పల్లి వెల్‌నెస్ సెంటర్‌లో భిన్నంగా కనిపిస్తోంది. తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోవడం వల్ల రోగులకు ఓపీ (అవుట్ పేషెంట్) స్లిప్‌లు జారీ చేయలేకపోతుండటంతో గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. అనారోగ్యంతో చికిత్స కోసం వచ్చిన వారు వైద్యం పొందక ముందే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అంతరాయం సంభవించిన సమయంలో ప్రత్యామ్నాయంగా మాన్యువల్ ఓపీ నమోదు, ఇన్వర్టర్, జనరేటర్ లేదా యు.పి.ఎస్ వంటి అత్యవసర ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉన్నప్పటికీ, అలాంటి చర్యలు కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నిర్లక్ష్యంతో రోగులు ఆసుపత్రి ప్రాంగణంలో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. మరోవైపు, సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు కూడా విద్యుత్ సరఫరా అంతరాయాలను త్వరితగతిన పరిష్కరించడంలో విఫలమవుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా కూకట్‌పల్లి, బాలాజీ నగర్ విద్యుత్ విభాగం పరిధిలో తరచూ ఏర్పడుతున్న విద్యుత్ కోతలు ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. పరిసర ప్రాంతాల నుంచే కాకుండా దూర ప్రాంతాల నుంచి కూడా రోగులు చికిత్స కోసం ఈ కేంద్రానికి వస్తున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు గంటల తరబడి వేచి ఉండడం వారి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. అంతేకాకుండా రోజువారీ ఉపాధి, ఉద్యోగాలకు వెళ్లాల్సిన వారు కూడా తమ పనులను వదిలి ఆసుపత్రి వద్దే నిరీక్షించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, వెల్‌నెస్ సెంటర్‌లో అవసరమైన మందులు తరచూ అందుబాటులో లేకపోవడం మరో ప్రధాన సమస్యగా మారింది. వైద్యులు మందులు సూచించినప్పటికీ, స్టాక్ లేదని చెప్పడంతో రోగులు బయట మెడికల్ షాపుల నుంచి కొనుగోలు చేయాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు. ఉచిత వైద్య సేవల లక్ష్యం మందుల కొరత కారణంగా నీరుగారుతోందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలంటే కేవలం భవనాలు నిర్మించడం సరిపోదు. విద్యుత్ అంతరాయాలను ఎదుర్కొనే ప్రత్యామ్నాయ వ్యవస్థలు, తగిన మందుల నిల్వలు, సమర్థవంతమైన పరిపాలన, బాధ్యతాయుతమైన పర్యవేక్షణ కూడా అంతే అవసరం. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కూకట్‌పల్లి వెల్‌నెస్ సెంటర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు అంతరాయం లేకుండా వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు, రోగులు కోరుతున్నారు.

# ఫ్లైఓవర్ , ట్రాఫిక్ మళ్లింపు పనుల పరిశీలన








**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 06 (పీపుల్స్ న్యూస్) :** చంచల్‌గూడ వై-జంక్షన్ నుండి ఐఎస్ సదన్ జంక్షన్ వరకు కొనసాగుతున్న ఫ్లైఓవర్ , రోడ్డు నిర్మాణ పనులను హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ పోలీస్ ఉన్నతాధికారులు, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సంయుక్తంగా తనిఖీ చేశారు. చార్మినార్ జోన్ ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే, అడిషనల్ డీసీపీ ట్రాఫిక్ రాందాస్ తేజావత్, చార్మినార్ డివిజన్ ఏసీపీ చంద్ర కుమార్, సంతోష్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ ఆసిఫ్, జిహెచ్ఎంసి ప్రాజెక్ట్స్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రవణ్ కుమార్‌తో పాటు ఏఈ లు, డీఈ ల పర్యవేక్షణలో ఈ తనిఖీలు జరిగాయి. ఈ తనిఖీల్లో భాగంగా పనులు జరుగుతున్న మార్గంలో ట్రాఫిక్ మళ్లింపు ప్రణాళికల అమలు, అవసరమైన ప్రాంతాలలో సురక్షితమైన యూ-టర్న్‌ల ఏర్పాటు, అనవసరమైన లేదా ప్రమాదకరమైన యూ-టర్న్ పాయింట్ల తొలగింపు మరియు ట్రాఫిక్ పోలీస్ – జిహెచ్ఎంసి వర్క్ టీమ్‌ల మధ్య పరస్పర సమన్వయంపై సమీక్ష నిర్వహించారు. నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో వాహన దారులకు కనీస ట్రాఫిక్ అంతరాయం కలిగేలా వారి భద్రతను మెరుగుపరిచేలా క్షేత్రస్థాయిలో అవసరమైన ఆదేశాలు జారీ చేశారు.

# క్యాన్సర్ చికిత్సలో పెను సంక్షోభం - 2050 నాటికి 10 కోట్ల మంది వైద్య సిబ్బంది కొరత



**హైదరాబాద్** క్యాన్సర్ కేవలం మనిషికి అనారోగ్య సమస్య మాత్రమే కాదు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థను, ఉత్పాదకతను దెబ్బతీసే పెను విపత్తు. ఈ మహమ్మారికి చికిత్సలో భాగంగా ఆసుపత్రులు, మందులతో పాటు నర్సులు, వైద్యులు వంటి మానవ వనరుల లభ్యత కూడా ఎంతో కీలకం. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో క్యాన్సర్ సునామీలా విస్తరిస్తోంది. ఈ నేపథ్యంలో ఓవైపు వైద్యరంగం తీవ్ర సిబ్బంది కొరతను ఎదుర్కొంటోంది. ప్రధానంగా ఆఫ్రికా, ఆసియా ఖండాల్లోని అల్ప, మధ్య ఆదాయ దేశాల్లోని నిపుణులైన వైద్యులు, నర్సులు సంపన్న దేశాలకు వలస వెళ్లిపోతున్నారు. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో ముందస్తు వ్యాధి నిర్ధారణే ప్రశ్నార్థకంగా మారనుందని 'లాన్సెట్ ఆంకాలజీ కమిషన్' వెల్లడించింది. రానున్న దశాబ్దాల్లో క్యాన్సర్? మరణాల సంఖ్య ఊహించని స్థాయిలో ఉంటుందని హెచ్చరిస్తూ కమిషన్? తన నివేదికలో చెప్పుకొచ్చింది. 15.7 లక్షల కొత్త కేసులు : మన దేశంలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్ నిపుణుల కొరత అధికంగానే ఉందని పలు నివేదికలు చెబుతున్నాయి. నేషనల్ క్యాన్సర్ రిజిస్ట్రీ ప్రోగ్రామ్, ఐసీఎంఆర్?ల తాజా నివేదికల ప్రకారం 2025-26లో భారత్‌లో 15.7 లక్షల కొత్త కేసులు నమోదయ్యాయి. పైగా ప్రతిఏటా సరాసరిన 8.68 లక్షల మంది క్యాన్సర్ బారిన పడి మరణిస్తున్నారు. మన దేశంలో ప్రతి 9 మందిలో ఒకరికి తమ జీవితకాలంలో క్యాన్సర్ బారినపడే ముప్పు ఉన్నట్టు తెలుస్తోంది. 2040 నాటికి ప్రతి ఏటా నమోదయ్యే కొత్త కేసుల సంఖ్య 22.1 లక్షలకు చేరుకుంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. భారత్‌లోనూ నిపుణుల కొరత : ఇంకోవైపు ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, దేశంలో ప్రతి 2,000 మంది క్యాన్సర్ రోగులకు ఒక ఆంకాలజిస్ట్ మాత్రమే అందుబాటులో ఉన్నారు. సగటున ప్రతి ఆంకాలజిస్ట్ సంవత్సరానికి 475 మంది కొత్త క్యాన్సర్ రోగులకు చికిత్స అందించాల్సి వస్తోంది. ఫలితంగా దేశంలో 50 శాతం నుంచి 60 శాతం వరకు గర్భాశయ ముఖద్వార, రొమ్ము, ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులను మూడు, నాలుగు దశల్లోనే గుర్తిస్తున్నారు. కాగా అమెరికా వంటి ధనిక దేశాల్లో ప్రతి 100 నుంచి 150 మంది రోగులకు ఒక్కో ఆంకాలజిస్ట్? అందుబాటులో ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసిన బొంగునూరి కిషోర్ రెడ్డి



**(కుత్బుల్లాపూర్** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ని వారి నివాసంలో రాష్ట్ర ప్రోటోకాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి, ఏఆర్ సాదు యాదవ్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, సమకాలీన రాజకీయ అంశాలపై స్నేహపూర్వకంగా చర్చించారు. అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి కి శుభాకాంక్షలు తెలియజేసి, వారి నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు..



**(కుత్బుల్లాపూర్ )** నిన్న వరంగల్ కన్నెపల్లి రిజర్వాయర్ పర్యటనకు వెళ్తున్న నేపథ్యంలో మార్గమధ్యలో జరిగిన ప్రమాదంలో స్వల్పంగా గాయపడ్డ మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని శంభీపూర్ లోని నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు ... ఈ సందర్భంగా వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు..

## ఉత్తర, ఈశాన్య జిల్లాల్లో ఈదురుగాలులు వీస్తాయి : వాతావరణశాఖ



**హైదరాబాద్** ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో మూడు నాలుగు రోజులు గంటకు 40 నుంచి 60 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఇవాళ, రేపు తెలంగాణ వ్యాప్తంగా ఆకాశం మేఘావృతమై అక్కడక్కడా తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్ రావు తెలిపారు. అల్పపీడనం ప్రభావంతో ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసినప్పటికీ పరిస్థితులు అనుకూలించలేదని చెప్పారు. ఇందుకు ఎల్‌నినో పరిస్థితులు కూడా కారణమని పేర్కొన్నారు. ఆకాశం మేఘావృతమైనప్పటికీ గాలులు వేగంగా వెళ్తుడటం వల్ల వర్షాలు కురవడంలేదని ఆయన వెల్లడించారు. ఆ జిల్లాలకు భారీ వర్ష సూచన : నైరుతి రుతుపవనాలు సమయంలో కూడా రుతుపవనాలు వచ్చినంత సరే ఒక సమయంలో వర్షం పడే అవకాశం ఉండకపోవచ్చని శ్రీనివాస్ రావు తెలిపారు. గత మూడు రోజుల క్రితం వాయు బంగాళాఖాతంలో ఒక అల్పపీడనం ఏర్పడిందని గుర్తు చేశారు. తర్వాత అది బలపడి తీవ్ర అల్పపీడనంగా మారిందని, నిన్నటికి మరింత బలపడి వాయుగుండంగా కూడా మారిందని అన్నారు. కానీ దీని ప్రభావం ఉత్తర ఒరిస్సా తీరానికి సమీపంలో, తెలంగాణ రాష్ట్రానికి దూరంగా ఏర్పడిందని తెలిపారు. అందువల్ల దీని ప్రభావం దక్షిణ, సెంట్రల్ తెలంగాణ తక్కువగా ఉంటుందని, ఉత్తర, ఈశాన్య తెలంగాణలోని జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, ఆ జిల్లాలకు భారీ వర్ష సూచన చేశామని వెల్లడించారు. వానలు విస్తృతంగా పడటం లేదు : ఉత్తర, ఈశాన్య జిల్లాలకు వాయుగుండం మరింత దూరంగా జరిగిపోయినందున, ఆ ప్రాంతాల్లో భారీ వర్షాలు పడలేదని 3, 4 సెంటీ మీటర్లు వర్షపాతమే నమోదైందని శ్రీనివాస్ రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంపై ఎల్??నినో ప్రభావం ఉందని, ఆ ప్రభావం వల్ల రాష్ట్రంలో అనుకునంత మేర వర్షాలు కురవలేదని అన్నారు. ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాల్లో వర్షాలు పడుతున్నాయని, ఆకాశం మేఘావృతమైనప్పటికీ గాలులు వేగంగా వెళ్తుడటం వల్ల తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు కురవడం లేదని వివరించారు."ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో మూడు, నాలుగు రోజులు గంటకు 40 నుంచి 60 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. నైరుతి రుతుపవనాల సమయంలో కూడా రుతుపవనాలు వచ్చినంత సరే ఒక సమయంలో వర్షం పడే అవకాశం ఉండకపోవచ్చు. ఉత్తర, ఈశాన్య ని జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. ఆ జిల్లాలకు భారీ వర్ష సూచన చేశాం"

# కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఘనంగా జ్యేష్ఠాభిషేకం



**జగిత్యాల జిల్లా:** మాల్యాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో జ్యేష్ఠ మాసాన్ని పురస్కరించుకుని సోమవారం జ్యేష్ఠాభిషేక మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. పవిత్ర జలాలు, పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పండ్ల రసాలతో పంచామృతాభిషేకం నిర్వహించి స్వామివారిని విశేషంగా 108 కలశాలను అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు ఆలయ అర్చక స్వాములు నిర్వహించారు. జ్యేష్ఠాభిషేక మహోత్సవాన్ని తిలకించేందుకు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి మరియు అర్చకులు అధికారులు, అర్చకులు, వేద పండితులు, సిబ్బంది పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. జ్యేష్ఠాభిషేక మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిసింది.

# రైతు భరోసా నిధుల విడుదల సందర్భంగా

## రైతులతో కలిసి కరీంనగర్ కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**కరీంనగర్ :** రైతులకు ప్రజాపాలన ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రైతు భరోసా నిధులు విడుదల చేసినందుకు రైతులు సంబరాలు చేసుకున్నారు. వ్యవసాయానికి పెట్టుబడి సహాయంగా రైతు భరోసా నిధులు అందించిన సందర్భంగా ఈరోజు కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో **కరీంనగర్ కార్పొరేషన్ 16వ డివిజన్ పరిధిలోని మల్కాపూర్, లక్ష్మంపూర్ గ్రామాల రైతులతో** పాలాభిషేకం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ **వైద్యుల అంజన్ కుమార్ గారు** మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం రైతుల కళ్ళల్లో ఆనందం చూస్తోందని అన్నారు. రైతు పండుగ జరుగుతున్న ఈ సందర్భంగా రైతులకు రైతు భరోసా నిధులు మంజూరు చేసినందుకు నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. నేడు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన ఉందని, రైతుకు పెట్టుబడి సాయం కింద సంవత్సరానికి **రూ. 12,000** ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. రైతుల పక్షాన నిలబడి రేవంత్ అన్న నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం పని చేస్తోందని, రాబోయే రోజుల్లో కూడా రైతులందరూ ఈ ప్రభుత్వానికి ఆశీర్వాదం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్స్ **కాంతాల జగన్ రెడ్డి, వరాల నర్సింగ్** బొమ్మ ఈశ్వర్ గౌడ్ మిరియాల శ్రీధర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులు కాశిపాక శంకరయ్య, తేజ సందీప్ పెంట శేఖర్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

pro,
కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ

# దేవరకొండ గడ్డపై జనసేన జెండా ఎగురవేస్తాం: చందు నాయక్

- **దేవరకొండలో బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేసేందుకు కార్యాచరణ సిద్ధం**




**దేవరకొండ 06జూలై :** దేవరకొండ పట్టణంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు కసరత్తు మొదలైంది. త్వరలో రాష్ట్రస్థాయి ముఖ్య నాయకుల సమక్షంలో, చందు నాయక్ ఆధ్వర్యంలో పట్టణ జనసేన నాయకులు భేటీ కానున్నారు. ఈ సమావేశంలో పార్టీ పెద్దలు కీలక సూచనలు చేయనున్నారు. ఈ సందర్భంగా జనసేన సీనియర్ నాయకులు చందు నాయక్ మాట్లాడుతూ, "నాకు ప్రజలే ముఖ్యం. ప్రజలకు ఏ ఆపద వచ్చినా నా వంతు కృషి చేస్తాను. ప్రజా సమస్యల కోసం ఎన్నిసార్లైనా జైలుకు వెళ్లడానికి సిద్ధం. బూత్ స్థాయి నుండి పార్టీ కార్యకర్తలు అద్భుతంగా పనిచేస్తున్నారు. దేవరకొండలోని అన్ని మండలాల సమస్యలపై నాకు పూర్తి అవగాహన ఉంది. త్వరలోనే పవన్ కళ్యాణ్ గారిని కలిసి, నక్కలగండి, పుట్టగండి, ఎస్.ఎల్.బి.సి, గొట్టిముక్కల, వైజాగ్ కాలనీల అభివృద్ధి, పర్యాటక కేంద్రాల ఏర్పాటు, మరియు విద్య, వైద్య రంగాల్లో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాను. దేవరకొండ బిడ్డగా ఈ గడ్డ రుణం తీర్చుకుంటాను" అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై చందు నాయక్ మండిపడ్డారు. "పోలీస్ ఉద్యోగాల విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తోంది. 19 వేల ఉద్యోగాల నోటిఫికేషన్ ఇవ్వకుండా, కేవలం 5 వేలకే పరిమితం చేస్తామనడం, మరియు దీనిపై బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం దారుణం. ప్రస్తుత ప్రభుత్వంలో గిరిజన లంబాడ వర్గాలకు మంత్రి పదవి దక్కకపోవడం అన్యాయం. ఉద్యోగాల్లో ఎదిగిన వారిని లక్ష్యంగా చేసుకుని, వారిని జైలు పాలు చేస్తున్న ప్రభుత్వం, నిరుద్యోగుల పట్ల ఏమాత్రం ప్రేమ చూపడం లేదు" అని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గంలో జనసేన పార్టీ విజయం సాధించి, పవన్ కళ్యాణ్ గారి నాయకత్వాన్ని ప్రజలు ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# చారలు కోరిన నక్క

పులి దర్జాగా అడివిలో తిరుగుతూ వుంటే అన్ని జంతువులు ఈ పక్క, ఆ పక్కా భయంతో పారిపోతూ వుండేవి. అది చూసి ఓ నక్క చాలా కుళ్ళుకునేది. అన్ని జంతువులు పులికి భయ పడతాయి, దీనికి కారణం ఏమిటి అని ఆలో చిస్తే కారణం పులి చారలే అయి వుంటాయని అనుకుంది. అనుకున్నదే తడవుగా ఓ కంసా లాడి దెగ్గిరికి వెళ్ళి అలా పులిలా చారలు పెట్ట మని అడిగింది. అతను బాగా ఇనప కడ్డి కాల్చి వాత పెట్టాడు. ఒక వాత పెట్టే సరికే భరించ లేక కేకలు పెట్టి, "చారలు కావాలికాని నొప్పి కాదు, ఇంకేదైన చేయి" అంది నక్క. "ఐతే రంగులు పులివించుకో" అన్నాడు కంసాలాడు రంగులు వేసే వాడి దెగ్గిరకు వెళ్ళి రంగులు పులవమని అడిగింది. అతను నక్క అడిగినట్టే రంగులద్దాడు. ఆ రంగులు చూసుకుని మురిసి పోయింది నక్క. వెంటనే అడివిలోకి వెళ్ళి, పులి లాగ గాండ్రించబొయి, ఒక ఊళ్ళ పెట్టింది. ఆ ఊళ్ళ విని పారిపోబోతున్న జంతువులు కూడా దాని చుట్టూరా తిరుగుతూ ఆశ్చర్యంగా చూసాయి. ఇంతలో వాన పడి నక్క తనపై అద్దించుకున్న చారలన్ని నీళ్ళల్లో కలిసి చెరిగి పోయాయి. ఇది చూసి చిన్న చిన్న జంతువులు కూడ నక్కను వెక్కిరించడం మొదలెట్టాయి.

# కరీంనగర్‌లో హైకోర్టు ఆదేశాల బేఖాతరు

## సీజ్ చేసిన భవనంలో యథేచ్ఛగా కార్యకలాపాలు...



**కరీంనగర్ :** నగరంలో హైకోర్టు ఆదేశాలకు తూట్లు పడుతున్న ఘటన వెలుగులోకి వచ్చింది. 2019 మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించి నిర్మించిన ఒక బహుళ అంతస్తుల భవనం విషయంలో అధికారులు తీసుకున్న చర్యలను తప్పుపడుతూ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సోమిడి వేణు ప్రసాద్ ఫిర్యాదులో పేర్కొన్న వివరాలు...డబ్ల్యూ పి నంబర్ . 35394 ఆఫ్ 2025 (తేదీ: 20-11-2025) ప్రకారం, కళ్ళెపెల్లి బలరాజ్ అనే వ్యక్తి నిర్మించిన అక్రమ భవనంపై కఠిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశిస్తే, హైకోర్టు ఆదేశాల మేరకు అధికారులు సదరు భవనాన్ని సీజ్ చేశారని తెలిపారు. అయితే, సీజ్ చేసిన రెండు మూడు రోజుల్లోలోపే కళ్లపల్లి బాలరాజ్ ఆ సీల్ తొలగించి, భవనంలోకి ప్రవేశించి నివాసం ఉంటున్నారని పేర్కొన్నారు. కోర్టు ఆదేశాలను అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అధికారులు సీజ్ చేసిన ఇంటిని అధికార పార్టీ అండదండలతో, ఓమంత్రి ప్రమేయంతో తొలగించి, అక్రమంగా నివాసముంటున్నారని, ఈ విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్య ప్రదర్శిస్తే చర్యలు తప్పవు



- **నిర్దిష్ట గడువులోగా సమస్యలను పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**

**నెల్లూరు ( వార్తలు ):** ప్రజాసమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను హెచ్చరించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్, మెప్మా పీడీ కిరణ్ కుమార్, సర్వే ల్యాండ్ రికార్డుల డిడి నాగ శేఖర్, డిప్యూటీ కలెక్టర్లు కేశవర్ధన్ రెడ్డి, వంశీకృష్ణ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. ప్రతి అర్జీని కూడా క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దిష్ట గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపించాలని, పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్క రించలేకపోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ జీవో అమలు చేయాలి: దేవరకొండలో జర్నలిస్టుల నిరసన




**దేవరకొండ:** జర్నలిస్టుల పిల్లలకు పాఠశాలల్లో ఫీజు రాయితీ కల్పించే విషయంలో ప్రభుత్వం మరియు విద్యాశాఖ అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, సోమవారం దేవరకొండ మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) కార్యాలయం ముందు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (TUWJ - IJU) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఙఖఔజీ డివిజన్ అధ్యక్షుడు గాదె గిరిధర్ రావు మరియు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కరుణాకర్ మాట్లాడుతూ... పాఠశాలలు ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నా, జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీకి సంబంధించిన సర్క్యులర్‌ను విద్యాశాఖ ఇప్పటికీ విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు హామీలు ఇస్తున్నా, క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వెంటనే సంబంధిత జీవోను విడుదల చేసి, జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ అందేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఈ మేరకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని దేవరకొండ ఎంఈఓ మాతృ నాయక్ గారికి అందజేశారు. సమస్యను తక్షణమే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఎంఈఓ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారి విప్ క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న



**దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ 06జూలై :** నకిరేకల్ శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారికి తెలంగాణ శాసనసభ పరిధిలో విప్ క్యాంపు కార్యాలయం కేటాయించిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీ అద్దంకి దయాకర్ గారు, మిర్యాలగూడ ఎమ్మెల్యే శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి గార్లతో కలిసి నూతన క్యాంపు కార్యాలయాన్ని సందర్శించి, ఎమ్మెల్యే శ్రీ వీరేశం గారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించడంలో క్యాంపు కార్యాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారికి అభినందనలు తెలియజేస్తూ, ప్రజాసేవలో మరింత విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



# మేరా యువ భారత్ ఆధ్వర్యంలో ఘనంగా

## డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**కరీంనగర్ :** మేరా యువ భారత్ కరీంనగర్ 1 వ డివిజన్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం రోజున జన సంఘ్ వ్యవస్థాపకులు జాతీయ వాది, విద్యావేత్త డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 1వ డివిజన్ కార్పొరేటర్ బారి అపర్ణ జితేందర్ ముఖ్య అతిథిగా హాజరై,డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, దేశ సమైక్యత,జాతీయ సమగ్రత కోసం డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగాలు యువతకు ఆదర్శప్రాయమన్నారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ దేశానికి చేసిన సేవలు మరువ లేనివన్నారు. ముఖర్జీ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా యువజన అవార్డీ తొర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ,యువత దేశభక్తి, సేవాభావంతో సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువత గుర్రం వెంకటేష్,నక్క ప్రమోద్, శివరాత్రి అశోక్, మురళి, వెంకటేష్,రమేష్, ప్రశాంత్ తదితర సామాజిక కార్యకర్తలు పాల్గొని డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీకి ఘనంగా నివాళులర్పించారు.

# శ్యాం ప్రసాద్ ముఖర్జీ జీవితం స్ఫూర్తిదాయకం ...



**బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**

**కరీంనగర్ :** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ స్ఫూర్తి దాయకమని బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. సోమవారం రోజున కరీంనగర్లోని పార్లమెంట్ కార్యాలయం లో శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ కన్వీనర్ బోయిన్‌పల్లి ప్రవీణ్ రావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రావు మాట్లాడుతూ అఖండ భారతం కోసం:"ఒకే దేశంలో రెండు జెండాలు, ఇద్దరు ప్రధాన మంత్రులు ఉండకూడదన్నది శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలంగా నమ్మిన సిద్ధాంతం. దేశ సమగ్రత కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకం" అని పేర్కొన్నారు. ముఖర్జీ కేవలం రాజకీయ నాయకుడిగానే కాకుండా, అసాధారణమైన విద్యావేత్తగా, జాతీయవాదిగా దేశానికి విశేష సేవలు అందించారని కొనియాడారు. నేటి తరం యువత శ్యాంప్రసాద్ ముఖర్జీ త్యాగాలను, దేశం పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతను గుర్తుచేసుకోవాలని, ఆయన చూపిన బాటలో పయనించి దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# డివిజనల్ పిఆర్ఓ రవికుమార్, ఏపీఆర్ఓ ఖాదర్ మస్తాన్ సేవలు అభినందనీయం



**డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి**

**నెల్లూరు ( వార్తలు ):** జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖలో డివిజనల్ పిఆర్ఓ గా విధులు నిర్వహిస్తూ, ఒంగోలు డివిజనల్ పిఆర్ఓగా బదిలీ అయిన ఎస్ రవికుమార్ అదే విధంగా ఏపీఆర్ఓగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఖాదర్ మస్తాన్ తదితరుల సేవలు అభినందనీయమని డిప్యూటీ డైరెక్టర్ పి. వేణుగోపాల్‌రెడ్డి కొనియాడారు. సోమవారం నెల్లూరులోని డిఐపిఆర్వో కార్యాలయం లో జరిగిన ఆత్మీయ అభినందన సభ ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఐపిఆర్వో కార్యాలయ అధికారులు రవికుమార్, ఖాదర్ మస్తాన్ ల పనితీరును ప్రశంసించారు. డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ డివిజనల్ పిఆర్ఓగా రవికుమార్, ఏపీఆర్ఓగా ఖాదర్ మస్తాన్ అంకిత భావం, నిజాయితీతో పనిచేశారని కొనియాడారు. అనంతరం రవికుమార్, ఖాదర్ మస్తాన్ లను డిడి వేణుగోపాల్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పిఆర్ఓ శ్యాంకుమార్, ఏవిఎస్ శివరాంప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ షేక్ నాయబ్, పిఆర్వో వినోద్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ భవాని, రికార్డు అసిస్టెంట్ శోభన్ బాబు, ఫోటోగ్రాఫర్లు గురు ప్రసాద్, గిరి, టెక్నీషియన్లు షేక్ కాలేషా, సాయినాథ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాఖ్య భవన నిర్మాణ పనులను

## పరిశీలించిన సర్పంచ్‌ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి



**దేవరకొండ 06జూలై :** నల్గొండ జిల్లా చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో నిర్మాణంలో ఉన్న మహిళా సమాఖ్య భవన పనులను గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని పరిశీలిస్తూ, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనులు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అదేవిధంగా, మహిళలకు త్వరలోనే భవనం అందుబాటులోకి వచ్చేలా నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మహిళా సమాఖ్య భవనం గ్రామంలోని మహిళల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి, మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ అన్ని అభివృద్ధి పనులను పారదర్శకంగా, నాణ్యతతో పూర్తి చేయడమే తమ లక్ష్యమని సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు శివర్ల కృష్ణ యాదవ్, బొడ్డు గిరి పాల్గొని నిర్మాణ పనులను పరిశీలించారు. అలాగే స్థానిక నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు చేపల కథ

అనగనగా ఒక చెరువులో చాల చేపలు వుండేవి. ఒక రోజు ఇద్దరు చేపలు పట్టే వాళు ఆ చెరువు దెగ్గిరనుంచి వెళ్ళారు. చెరువు లో చాలా చేపలు వున్నాయని గమనించి మన్నాడు ఆ చెరువులో చేపలు పడదామని నిర్ణయించు కున్నారు. వాళ్ళ మాటలు విన్న ఒక పెద్ద చేప ఈ విషయం ఇంకొ రెండు చేపలకు చెబుతూ - "మనం వెంటనే మన బంధువులను తీసుకుని ఈ చెరువు ని వదిలి వెళ్ళిపోవాలి -లేక పోతె రేపు మనం ప్రాణాలతో వుండము" అని వివరించింది. ఈ మాటలు విన్న వేరే రెండు చేపలు ఆలొచనలో పడ్డాయి. రెండో చేప, "వాళ్ళు రేపు వస్తే చూద్దాం" అనుకుంది. మూడో చేప, "ఈ ముసలి చేపకు చాదస్తం ఎక్కువ -ఆ చేపలు పట్టే వాళ్ళు వచ్చినా మన అద్రుష్టం బాగుంటే వాళ్ళేమి చేస్తారు" అనుకుంది. మొదటి చేప రాత్రి కి రాత్రి తన బంధువులతో ఈదుకుంటూ వేరే చెరువుకు వెళ్ళి పొయింది. తెల్లవారగనే రెండో చేప నేరుగా వస్తున్న చేపలు పట్టే వాళ్ళని చూసి తన కుతుంబంతో వేరే చెరువుకు వెంటనే వెళ్ళి పొయింది.

# వైభవ్ వన్డే ప్రపంచకప్ కూడా ఆడాలి

**•మాజీ క్రికెటర్ లక్ష్మణ్ శివరామకృష్ణన్**



టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీకి వన్డే ప్రపంచకప్ 2027లో కూడా ఆడే అవకాశం ఇవ్వాలని మాజీ క్రికెటర్ లక్ష్మణ్ శివరామకృషన్ అన్నారు. విశ్రాంతి ఇవ్వకుండా వరుసగా మ్యాచ్‌లు ఆడించాలని టీమిండియా మేనేజ్‌మెంట్‌కు సూచించారు. ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా శనివారం మాంచెస్టర్ వేదికగా జరిగిన రెండో టీ20తో వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. తద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన అతిపిన్న భారత ఆటగాడిగా వైభవ్ చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న 37 ఏళ్ల రికార్డ్‌ను 15 ఏళ్ల వైభవ్ బద్దలు కొట్టాడు. అయితే తన అరంగేట్రాన్ని వైభవ్ ఘనంగా మార్చుకోలేకపోయాడు. 10 బంతుల్లో 2 సిక్స్‌లతో 14 పరుగులే చేసి స్టంపౌట్‌గా వెనుదిరిగాడు.తాజాగా వైభవ్ సూర్యవంశీ గురించి మాట్లాడిన శివరామకృష్ణన్.. వన్డే ప్రపంచకప్‌లో ఆడించాలనే కొత్త డిమాండ్‌ను తెరపైకి తీసుకొచ్చాడు. వైట్‌బాల్ క్రికెట్‌లో టీమిండియా మ్యాచ్ విన్నర్‌గా ఎదుగుతాడని జోస్యం చెప్పాడు. విఫలమైనా అతనికి వరుసగా అవకాశాలు ఇవ్వాలని, విశ్రాంతి పేరిట పక్కన పెట్టవద్దని సూచించాడు. 'వైభవ్ సూర్యవంశీని ఆడించాలని నిర్ణయించుకున్న తర్వాత.. అతనికి తగినన్న అవకాశాలు ఇస్తూనే ఉండాలి. రాబోయే 20 ఏళ్ల పాటు భారత క్రికెట్‌కు అతను ఒక పెద్ద పెట్టుబడిగా మారుతాడు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అతనికి పూర్తి మద్దతు ఇవ్వాలి. కొన్ని మ్యాచ్‌ల్లో అతను సరిగ్గా ఆడకపోయినా.. అతన్ని జట్టు నుంచి తొలగించకూడదు.అంతేకాకుండా వైభవ్‌కు విశ్రాంతి ఇవ్వాల్సిన అవసరం లేదు. బౌలర్లకు అవసరమైనంత ఫిట్‌నెస్ బ్యాటర్లకు అవసరం లేదు. అతన్ని ఏడాది పొడవునా ఆడిస్తూనే ఉండాలి. ఎక్కువ మ్యాచ్‌లు ఆడటం, బ్యాటింగ్ చేయడం వల్ల అతని మానసిక బలంతో పాటు ఏకాగ్రత పెరుగుతుంది. వైభవ్ సూర్యవంశీ టీ20 ఫార్మాట్‌లో బాగా రాణిస్తే.. అతనికి 50 ఓవర్ల ప్రపంచకప్‌లో కూడా తప్పకుండా అవకాశం ఇవ్వాలి. అతను వైట్‌బాల్ క్రికెట్‌లో భారత ప్రధాన మ్యాచ్ విన్నర్‌గా ఎదుగుతాడు.'అని శివరామకృష్ణన్ జోస్యం చెప్పాడు.

# ఇదే నా చివరి ప్రపంచకప్..


**•క్రిస్టియానో రొనాల్డో కీలక ప్రకటన**



పోర్చుగల్ ఫుట్‌బాల్ సూపర్‌స్టార్ క్రిస్టియానో రొనాల్డో తన అంతర్జాతీయ కెరీర్‌పై ఒక కీలక ప్రకటన చేశాడు. ప్రస్తుతం జరుగుతున్న 2026 ఫిఫా ప్రపంచకప్ టోర్నమెంటే తన కెరీర్‌లో చివరిదని ఆయన స్పష్టం చేశాడు. స్పెయిన్‌తో జరగనున్న రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌కు ముందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తన భవిష్యత్తు ప్రణాళికలపై వస్తున్న ఊహాగానాలకు తెరదించాడు. ఈ సందర్భంగా రొనాల్డో మాట్లాడుతూ.. "ఈ ప్రపంచకప్‌ను వీలైనంత ఎక్కువగా ఆస్వాదించాలనుకుంటున్నాను. ఎందుకంటే ఇదే నా చివరి ప్రపంచకప్. అయితే, రేపటి మ్యాచే ఈ టోర్నీలో నా చివరి గేమ్ కాకూడదని ఆశిస్తున్నాను" అన్నాడు. 41 ఏళ్ల రొనాల్డోకు ఇది ఆరో ప్రపంచకప్ కావడం విశేషం. ఈ టోర్నీలో ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌లు ఆడి మూడు గోల్స్ సాధించాడు. వీటిలో ఒకటి నాకౌట్ దశలో చేసినదే. తన సుదీర్ఘ కెరీర్‌లో ప్రపంచకప్‌లలో మొత్తం 11 గోల్స్ నమోదు చేశాడు. రిటైర్మెంట్‌పై పదేపదే ప్రశ్నలు అడగవద్దని మీడియాను కోరాడు. "నేను ఎప్పుడు రిటైర్ అవ్వాలనుకుంటే అప్పుడే అవుతాను. మీరు కోరుకున్నప్పుడు కాదు. ఈ ప్రశ్న అడగడం సమయం వృథా. నా దృష్టి మొత్తం రేపటి మ్యాచ్‌పైనే ఉంది" అని స్పష్టం చేశాడు. జట్టు పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, "జట్టుకు సహాయం చేయడానికి నేను ఎప్పుడూ నా శరీరం, ఆత్మతో కట్టుబడి ఉంటాను. నేను ఆడుతున్నానా? లేదా? అన్నది ముఖ్యం కాదు. నా పాత్ర ఎప్పుడూ కీలకమే" అని వివరించాడు. ఇది తన చివరి ప్రపంచకప్ అయినప్పటికీ, టోర్నీ గెలవాలనే లక్ష్యంతోనే పోర్చుగల్ జట్టు ఇక్కడికి వచ్చిందని రొనాల్డో ధీమా వ్యక్తం చేశాడు. "ప్రపంచకప్ గెలవగలమనే నమ్మకం లేకపోతే మేము ఇక్కడ ఉండేవాళ్లం కాదు. ఇది ఒక అందమైన అనుభవం. ప్రతీ గేమ్‌లోనూ మా ఆటను మెరుగుపరుచుకుంటున్నాం. ఇప్పటికే కొన్ని పెద్ద జట్లు టోర్నీ నుంచి నిష్క్రమించాయి. మా జట్టు చాలా ప్రశాంతంగా ఉంది, మేము బాగా శిక్షణ పొంది, మ్యాచ్‌కు సిద్ధమయ్యాం" అని అన్నాడు. మొత్తంగా ఈ ప్రపంచకప్‌తో తన ప్రస్థానానికి ముగింపు పలకనున్నప్పటికీ, జట్టును విజేతగా నిలపాలనే గట్టి పట్టుదలతో రొనాల్డో ఉన్నట్లు స్పష్టమవుతోంది.

# అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు నేమార్ రిటైర్మెంట్

న్యూజెర్సీ వేదికగా జరిగిన ఫిఫా వరల్డ్ కప్ రౌండ్ ఆఫ్ 16 పోరులో నార్వే చేతిలో బ్రెజిల్ 2-1 తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ దారుణ ఓటమి తర్వాత బ్రెజిల్ స్టార్ ఫుట్‌బాల్ ఆటగాడు నేమార్ అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. మ్యాచ్ ముగిసిన వెంటనే 34 ఏళ్ల నేమార్ భావోద్వేగానికి గురవుతూ.. తన 16 ఏళ్ల సుదీర్ఘ అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలుకుతున్నట్లు వెల్లడించాడు. 'సెలెకావో' (బ్రెజిల్ జట్టు)తో తన ప్రయాణం ముగిసిందని స్పష్టం చేశాడు. ఈ ఉత్కంఠభరిత మ్యాచ్‌లో నార్వే ఆటగాడు ఎర్లింగ్ హాలాండ్ చివరి నిమిషాల్లో వరుసగా రెండు గోల్స్ చేసి బ్రెజిల్‌కు గట్టి షాక్ ఇచ్చాడు. స్టాపేజ్ టైమ్‌లో నేమార్ పెనాల్టీని గోల్‌గా మలిచినప్పటికీ బ్రెజిల్‌కు ఓటమి తప్పలేదు. మ్యాచ్ అనంతరం నేమార్ మాట్లాడుతూ.. "నేను ఎంతో ప్రయత్నించాను, కానీ ఇక అంతా ముగిసింది. నేను ఇక్కడే ప్రారంభించాను, ఇక్కడే ముగించాను" అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. గాయంతోనే వరల్డ్ కప్‌కు వచ్చిన నేమార్.. ఆరంభ మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ఆ తర్వాత కోచ్ కార్లో అన్సెలొట్టి వ్యూహాల్లో భాగంగా స్కాలాండ్, నార్వే మ్యాచ్‌లలో సబ్‌స్టిట్యూట్‌గా మైదానంలోకి వచ్చాడు. బ్రెజిల్ జెర్సీలో పెనాల్టీ రూపంలో అతడు చేసిన చివరి గోల్ కేవలం ఓదార్పుగానే మిగిలిపోయింది. ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన బ్రెజిల్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. 2010లో సీనియర్ జట్టు తరఫున అరంగేట్రం చేసిన నేమార్.. బ్రెజిల్ చరిత్రలోనే అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా నిలిచాడు. మొత్తం 129 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 80 గోల్స్ సాధించాడు. నాలుగు ఫిఫా వరల్డ్ కప్‌లలో బ్రెజిల్ ఫుట్‌బాల్‌కు ఫేస్ ఐకాన్‌గా నిలిచినప్పటికీ, ప్రపంచకప్ ట్రోఫీని మాత్రం అందుకోలేకపోయాడు. అయితే, 2013లో ఫిఫా కాన్ఫెడరేషన్స్ కప్, 2016 రియో ఒలింపిక్స్‌లో కెప్టెన్‌గా బ్రెజిల్‌కు బంగారు పతకం, 2012 లండన్ ఒలింపిక్స్‌లో రజతం అందించాడు. కెరీర్ అంతటా గాయాలు వేధించినా, అంచనాల భారం వెంటాడినా బ్రెజిల్ అత్యుత్తమ ఫుట్‌బాలర్లలో ఒకడిగా నేమార్ నిలిచిపోతాడు. మ్యాచ్ ముగిశాక మైదానంలో నేమార్ కన్నీళ్లు పెట్టుకోగా.. సహచర ఆటగాళ్లు అతడిని ఓదార్చారు. ఈ ఓటమితో కోచ్ కార్లో అన్సెలొట్టి ఆధ్వర్యంలోని బ్రెజిల్ వరల్డ్ కప్ ప్రస్థానం కూడా ముగిసింది.



# శ్రేయస్ అయ్యర్ పేరిట చెత్త రికార్డు

ఇండియా నయా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీ కెరీర్ అత్యంత వరస్ట్ నోట్ తో స్టార్ట్ అయింది. అతని లీడర్‌షిప్ లో ఆడిన ఫస్ట్ మ్యాచ్ లో ఇండియా 34 రన్స్ తేడాతో ఐర్లాండ్ చేతిలో ఓడిపోయింది. అది ఏదో ఒక మ్యాచ్ లో జరిగిన పొరపాటు అనుకుంటే, రెండో మ్యాచ్ లోనూ ఐర్లాండ్ ఒక్క రన్ తేడాతో ఇండియాను ఓడించి అయ్యర్ సేనను 2-0 తో క్లీన్ స్వీప్ చేసి హిస్టారికల్ షాక్ ఇచ్చింది. ఆ తర్వాత ఇంగ్లాండ్‌తో జరగాల్సిన ఫస్ట్ టీ20 మ్యాచ్ వర్షం వల్ల కంప్లీట్‌గా వాషౌట్ అయింది. శనివారం జరిగిన సెండ్ టీ20 మ్యాచ్ లోనైనా ఫస్ట్ విక్టరీ కొట్టాలని అయ్యర్ చూసినప్పటికీ ఇంగ్లాండ్ 4 వికెట్ల తేడాతో ఇండియాను దారుణంగా దెబ్బకొట్టింది. ఈ ఓటమితో అయ్యర్ పేరిట ఒక అన్‌వాంటెడ్ వరస్ట్ రికార్డ్ నమోదైంది. ఇండియా తరఫున మూడు కంప్లీట్ మ్యాచులకు కెప్టెన్సీ చేసి ఒక్కటంటే ఒక్క మ్యాచ్ లోనూ విక్టరీ సాధించలేకపోయిన ఫస్ట్ ఇండియన్ కెప్టెన్ గా అయ్యర్ హిస్టరీ క్రియేట్ చేశాడు.ఈ మ్యాచ్ 15 ఏళ్ల వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీ మచ్-హైప్డ్ ఇంటర్నేషనల్ డెబ్యూతో ఎంతో గ్రాండ్ గా స్టార్ట్ అయింది. కానీ లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ తన వరస్ట్ బౌలింగ్ తో పండగ వాతావరణాన్ని కంప్లీట్‌గా పాడుచేశాడు. మ్యాచ్ లో బిష్ణోయ్ వేసిన 17వ ఓవర్ లో ఏకంగా 29 రన్స్ సమర్పించుకుని మ్యాచ్ ను ఇంగ్లాండ్ చేతుల్లో పెట్టాడు. ఆ ఓవర్ ఫస్ట్ రెండు బంతులనూ బిష్ణోయ్ నో బాల్స్ వేసి భారీ బ్లండర్ చేశాడు. టీ20 వరల్డ్ కప్ సెమీఫైనల్ ఓటమికి పగ తీర్చుకోవాలని చూస్తున్న ఇంగ్లాండ్ 22 ఏళ్ల యంగ్



ఆల్‌రౌండర్ జాకబ్ బెథెల్ (46 బంతుల్లో 76 నాటౌట్) ఈ లక్కీ ఛాన్స్ ను పక్కాగా యూజ్ చేసుకుని మూడు భారీ సిక్సర్లు బాదాడు. దీంతో 191 రన్స్ ఛేజింగ్‌ను ఇంగ్లాండ్ మరో ఓవర్ మిగిలి ఉండగానే చాలా ఈజీగా ఫినిష్ చేసి సిరీస్ లో 1-0 లీడ్ సాధించింది.నిజానికి ఇంగ్లాండ్ ఛేజింగ్ చాలా దారుణంగా స్టార్ట్ అయింది. ఇండియా స్పీడ్‌స్టర్ అర్ష్‌దీప్ సింగ్ ఫస్ట్ ఓవర్ లోనే ఓపెనర్లు ఫిల్ సాల్ట్, జోస్ బట్లర్ లను అవుట్ చేసి ఇండియాకు అదిరిపోయే బ్రేక్ త్రూ ఇచ్చాడు. కానీ ఆ ఆనందం ఎక్కువ సేపు నిలవలేదు. క్రీజులోకి వచ్చిన ఇంగ్లాండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ కేవలం 15 బంతుల్లోనే 3 సిక్సర్లు, 2 ఫోర్లతో 39 రన్స్ చేసి అర్ష్‌దీప్ సింగ్ ఓవర్ లోనే 27 రన్స్ పిండుకుని కౌంటర్ అటాక్ స్టార్ట్ చేశాడు. అక్షర్ పటేల్ బౌలింగ్ లో బ్రూక్ లెగ్ సైడ్ లో ఇషాన్ కిషన్ కు క్యాచ్ ఇచ్చి అవుట్ అయినప్పటికీ, అప్పటికే అతను ఇంగ్లాండ్ విక్టరీకి కావలసిన సాలిడ్ ఫౌండేషన్ (పునాది) సెట్ చేశాడు. ఆ తర్వాత బెథెల్ తో జాయిన్ అయిన టామ్ బాంటన్ (32 బంతుల్లో 39 రన్స్) ఫోర్త్ వికెట్ కు ఏకంగా 67 రన్స్ క్రూషియల్ పార్ట్‌నర్‌షిప్ బిల్డ్ చేశారు. ఈ ఇద్దరూ ఇండియన్ స్పిన్నర్లను చాలా ఈజీగా హ్యాండిల్ చేశారు. ఇంగ్లాండ్ స్పిన్నర్లతో పోలిస్తే ఇండియా మెయిన్ స్పిన్నర్లు రవి బిష్ణోయ్ (4 ఓవర్లలో 0/60), వరుణ్ చక్రవర్తి (4 ఓవర్లలో 1/37) లు పిచ్ నుంచి ఎలాంటి సపోర్ట్ రాబట్టలేకపోయారు. ఇంగ్లీష్ స్పిన్నర్లు బాల్ ను గాల్లో స్లోగా వేసి వికెట్లు తీస్తే, మనవాళ్లు మాత్రం ధారాళంగా రన్స్ సమర్పించుకున్నారు. ఇండియా బౌలింగ్ లో కేవలం అక్షర్ పటేల్ (4 ఓవర్లలో 1/19) ఒక్కడే ఎకనామికల్ గా బౌలింగ్ చేసి వన్ మ్యాన్ షో చూపించినా లాభం లేకపోయింది. ఇక మంగళవారం జరిగే మూడో టీ20లోనైనా గెలిచి, సిరీస్ సమం చేయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. లేకపోతే సిరీస్ గెలిచే అవకాశం కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు.

# రీఎంట్రీ ఇవ్వనున్న సంజూ శాంసన్!



టీ20 ప్రపంచకప్ గెలిచిన జోష్‌లో ఉన్న భారత్‌కు యూకే పర్యటన తీవ్ర నిరాశను మిగిల్చింది. వరుస ఓటములతో సతమతమవుతున్న వేళ, జట్టులోకి ప్రపంచకప్ హీరో సంజూ శాంసన్‌ను తిరిగి తీసుకోవాలనే డిమాండ్ ఊపందుకుంది.భారత జట్టు 2026 టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత ఆడిన నాలుగు మ్యాచ్‌లలో ఒక్కటంటే ఒక్కటి కూడా గెలవకపోవడం అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. ఐర్లాండ్, ఇంగ్లాండ్ చేతుల్లో టీమిండియా వరుసగా పరాజయాలు చవిచూసింది. ఈ క్రమంలోనే ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి చోటు కల్పించడం కోసం, ఏకంగా ప్రపంచకప్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచిన సంజూ శాంసన్‌పై వేటు వేశారు. కేవలం మూడు ఇన్నింగ్స్‌లలో విఫలమయ్యాడనే కారణంతో భారత్‌కు మూడో ప్రపంచకప్ అందించిన స్టార్ ఆటగాడిని పక్కన పెట్టడంపై ఇప్పుడు సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ప్రస్తుత భారత తుది జట్టును పరిశీలిస్తే అగ్ర వరుసలోని ఏడుగురు బ్యాటర్లలో అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, అక్షర్ పటేల్, శివమ్ దూబే ఇలా ఏకంగా ఆరుగురు ఎడమచేతి వాటం ఆటగాళ్లే ఉన్నారు. ఒకే శైలి కలిగిన ఆటగాళ్లు వరుసగా ఉండటం వల్ల ప్రత్యర్థి బౌలర్లకు లైన్ అండ్ లెంగ్త్ మార్చాల్సిన అవసరం లేకుండా పోతోంది. ఇది బౌలర్ల పనిని మరింత సులువు చేస్తోంది. ఈ తరుణంలో కుడిచేతి వాటం కలిగిన సంజూ శాంసన్‌ను జట్టులోకి తీసుకుంటే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. మిడిల్ ఆర్డర్‌లో సమతుల్యత వస్తుంది.రెండో టీ20కి ముందు తిలక్ వర్మపై వేటు పడుతుందని భావించినప్పటికీ, అతను 11 బంతుల్లో 24 పరుగులు చేసి జట్టుకు మంచి ముగింపునిచ్చాడు. దీంతో ఇప్పుడు అందరి కళ్లు ఇషాన్ కిషన్‌పైనే పడ్డాయి. ఈ పర్యటనలో ఇషాన్ ప్రదర్శన దారుణంగా ఉంది. ఐర్లాండ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌లలో కేవలం 13 పరుగులు చేసిన ఇషాన్, ఇంగ్లాండ్‌పై ఆడిన రెండు మ్యాచ్‌లలో 49 పరుగులు మాత్రమే చేశాడు. ముఖ్యంగా రెండో టీ20లో అతను 40 బంతుల్లో 49 పరుగులు చేసినప్పటికీ, అతని నెమ్మదైన బ్యాటింగ్ (122 స్ట్రైక్ రేట్) వల్ల మిడిల్ ఓవర్లలో భారత్ వెనుకబడి మ్యాచ్‌ను చేజార్చుకోవాల్సి వచ్చింది.పిచ్‌పై బంతి కాస్త స్వింగ్ అయినా, బౌన్స్ అయినా ఇషాన్ కిషన్ తీవ్రంగా ఇబ్బంది పడుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అతను అంతర్జాతీయ టీ20లలో సాధించిన 1390 పరుగులలో ఏకంగా 1100 పరుగులు భారతదేశంలోని ఫ్లాట్ పిచ్‌లపైనే వచ్చాయి. ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఐర్లాండ్ వంటి దేశాలలో అతని స్ట్రైక్ రేట్ మరియు సగటు చాలా పేలవంగా ఉంది. ప్రస్తుత యూకే పర్యటనలో మూడో స్థానంలో ఆడుతున్న ఇషాన్ నాలుగు మ్యాచ్‌లలో కలిపి కేవలం 62 పరుగులు మాత్రమే చేసి ఘోరంగా విఫలమయ్యాడు.



# తిలక్ వర్మ సరికొత్త ప్రపంచ రికార్డు

భారత క్రికెట్‌లో సరికొత్త శకం మొదలైంది. సీనియర్ల గైర్హాజరీలో యువ ఆటగాళ్లు మైదానంలో పరుగుల వరద పారిస్తూ సరికొత్త రికార్డులను తమ పేరిట లిఖించుకుంటున్నారు. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టీ20 ఇంటర్నేషనల్ సిరీస్‌లో టీమిండియా యువ సంచలనం, వైస్ కెప్టెన్ తిలక్ వర్మ అద్భుత ప్రదర్శనతో అంతర్జాతీయ క్రికెట్ ప్రపంచాన్ని నివ్వెరపరిచాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో ఈ తెలుగు కుర్రాడు చెలరేగి ఆడి సరికొత్త మైలురాయిని అందుకున్నాడు. టీ20 ఇంటర్నేషనల్స్ చరిత్రలో అత్యంత తక్కువ వయస్సులోనే 1500 పరుగుల మార్కును దాటిన మొట్టమొదటి భారతీయ బ్యాటర్‌గా తిలక్ వర్మ చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో అతడు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి దిగ్గజాలను సైతం వెనక్కి నెట్టడం విశేషం.క్రికెట్ మైదానంలో రికార్డులు సృష్టించడం, అవి బద్దలవడం సహజమే అయినా.. దేశానికి చెందిన ఇద్దరు యువ తారల మధ్య జరిగిన ఈ పరుగుల పోటీ అభిమానులకు అసలైన మజాను అందించింది. ఇంగ్లాండ్ పర్యటనలో జులై 1వ తేదీన జరిగిన మొదటి టీ20 మ్యాచ్‌లో ఓపెనర్ అభిషేక్ శర్మ తన తుఫాన్ బ్యాటింగ్‌తో అంతర్జాతీయ

# సెన్సార్ పనులు పూర్తి చేసుకున్న 'ఓ సుకుమారి'...




ఐశ్వర్య రాజేశ్, తిరువీర్ జంటగా నటించిన 'ఓ సుకుమారి' సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఈ చిత్రానికి U/A సర్టిఫికెట్ జారీ చేసింది. ఫాంటసీ అంశాలతో కూడిన ఈ రొమాంటిక్ కామెడీ చిత్రాన్ని జులై 1న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథలో భరత్ దర్శన్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మహేశ్వర రెడ్డి మూలి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాజకీయ నాయకుడు కావాలనుకునే ఓ యువకుడు, సుకుమారి (ఐశ్వర్య రాజేష్) అనే పల్లెటూరి అమ్మాయి ప్రేమలో పడతాడు. అయితే ఆమెను ఎవరు తాకినా షాక్ కొట్టడం అనే విచిత్రమైన సమస్య చుట్టూ కథనం హాస్యభరితంగా, ఆసక్తికరంగా సాగుతుందని తెలుస్తోంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా, ప్రస్తుతం పోస్ట్-ప్రొడక్షన్ దశలో ఉంది. తెలుగుతో పాటు తమిళం, ఇతర భాషల్లోనూ ఒకేసారి విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. U/A సర్టిఫికెట్ రావడంతో ఈ సినిమా కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా నిలుస్తుందని అంచనాలు నెలకొన్నాయి.




# విజయ్ సేతుపతి వల్లే ఆ పాత్రలో మెప్పించా : ఐశ్వర్య రాజేశ్

హీరోయిన్ ఐశ్వర్య రాజేశ్, వైవిధ్యమైన పాత్రలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవల 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో ఐశ్వర్య ఘన విజయాన్ని అందుకుంది. తిరువీర్ సరసన నటించిన 'ఓ సుకుమారి' సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. భరత్ దర్శన్ దర్శకత్వంలో గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మహేశ్వర్ రెడ్డి మూలి నిర్మించిన ఈ చిత్రం జూలై 17న థియేటర్లలోకి రానుంది. ఈ సినిమా ప్రమోషన్స్ ఇంటర్వ్యూలో ఐశ్వర్య తన కెరీర్ ఆరంభంలో ఎదురైన ఒక ఆసక్తికరమైన సాహసాన్ని గుర్తుచేసుకుంది. తనకు కేవలం 22 ఏళ్ల వయసు ఉన్నప్పుడే 'కా పే రణసింగం' (వైఫ్ ఆఫ్ రణసింగం) అనే చిత్రంలో ఇద్దరు పిల్లల తల్లిగా నటించానని ఆమె వెల్లడించింది. కెరీర్ పతనం అవుతుందేమోనన్న భయాలున్న ఆ చిన్న వయసులో, అంతటి బరువైన పాత్రను చేయడానికి హీరో విజయ్ సేతుపతి తనకు కొండంత అండగా నిలిచారని తెలిపింది.ఆ పాత్రను తాను సమర్థవంతంగా పోషించగలనని విజయ్ సేతుపతి నమ్మడమే కాకుండా, సెట్స్‌లో హావభావాలు ఎలా పండించాలో దగ్గరుండి నేర్పించారని ఐశ్వర్య చెప్పింది. విజయ్ సేతుపతి వంటి గొప్ప నటుడి ప్రోత్సాహం వల్లే ఆ పాత్రలో మెప్పించగలిగానని తెలిపింది.

# 'సత్లుజ్' వివాదం.. సినిమాలో దేశ వ్యతిరేక శక్తులు దుర్వినియోగం చేసే సన్నివేశాలు?

## జీ5 నుంచి 'సత్లుజ్' సినిమా తొలగింపు




పంజాబీ నటుడు దిల్‌జిత్ దోసాంజ్ ప్రధాన పాత్రలో నటించిన 'సత్లుజ్' చిత్రాన్ని జీ5 ఓటీటీ వేదిక నుంచి తొలగించారు. సినిమాలోని కొన్ని సన్నివేశాలను భారత్ వ్యతిరేక శక్తులు దుర్వినియోగం చేసే అవకాశం ఉందన్న ఆందోళనతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ చిత్రం తొలుత 'పంజాబ్ 95' పేరుతో రూపొందింది. థియేటర్లలో విడుదలకు అనుమతి రాకపోవడంతో ఇటీవల 'సత్లుజ్' పేరుతో జీ5లో విడుదల చేశారు. అయితే విడుదలైన మరుసటి రోజే చిత్రాన్ని తొలగించారు. సినిమాలోని కొన్ని భాగాలపై గతంలోనే అభ్యంతరాలు వ్యక్తమయ్యాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అవే అంశాలు దేశ వ్యతిరేక శక్తులకు ఉపయోగపడే ప్రమాదం ఉందని భావించినట్లు పేర్కొన్నాయి. ఈ చిత్రం పంజాబ్‌లో ఉగ్రవాదం తీవ్రంగా ఉన్న సమయంలోని పరిస్థితుల ఆధారంగా తీశారు. అప్పుడు ఎన్‌కౌంటర్లు, మానవ హక్కుల ఉల్లంఘనలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. వాటిని వెలుగులోకి తీసుకువచ్చిన సామాజిక కార్యకర్త జస్వంత్ సింగ్ ఖల్రా జీవితం ఆధారంగా సినిమాను తెరకెక్కించారు.

చిత్రాన్ని తొలగించిన విషయాన్ని జీ5 అధికారికంగా ధ్రువీకరించింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఈ సినిమా భారత్‌లో అందుబాటులో ఉండదని ప్రకటించింది. అయితే చిత్ర బృందానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేసింది.

చట్టపరమైన అన్ని మార్గాలను అనుసరించి వీలైనంత త్వరగా సినిమాను మళ్లీ ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తామని జీ5 వెల్లడించింది.

ఇక దిల్‌జిత్ దోసాంజ్ ఇన్‌స్టాగ్రామ్‌లో స్పందించారు. "చీకటిని నేను సవాల్ చేస్తున్నాను" అంటూ పోస్ట్ చేశారు. తర్వాత లైవ్‌లో మాట్లాడుతూ, ఒకసారి ఇంటర్నెట్‌లోకి వచ్చినది పూర్తిగా తొలగించలేరని అన్నారు. "నన్ను ఎంత ఇబ్బంది పెట్టినా పంజాబ్‌తోనే ఉంటాను" అని వ్యాఖ్యానించారు.సినిమా తొలగింపును ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ మల్వీందర్ సింగ్ కాంగ్, కాంగ్రెస్ ఎమ్మెల్యే సుఖ్‌పాల్ ఖైరా తప్పుబట్టారు. సరైన వివరణ లేకుండా సినిమాను తొలగించడం నిరాశ కలిగించిందని అన్నారు. 'సత్లుజ్' చిత్రం 2022లో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ)కి వెళ్లింది. అప్పట్లో 127 కట్‌లు సూచించారని చిత్ర నిర్మాతలు ఆరోపించారు. మూడు సంవత్సరాల తర్వాత ఓటీటీలో విడుదలైన ఈ చిత్రం మళ్లీ వివాదంలో చిక్కుకుంది.

# ఏనుగు దంతాల కేసు: హైకోర్టు ముందుకు మోహన్‌లాల్ ఐటీ డిక్లేరేషన్ పత్రాలు



మలయాళ సూపర్ స్టార్, పద్మభూషణ్ మోహన్‌లాల్‌ను సుదీర్ఘకాలంగా వేధిస్తున్న ఏనుగు దంతాల అక్రమ నిల్వ కేసు కేరళ హైకోర్టులో సరికొత్త మలుపు తిరిగింది. గతంలో ఆయన ఆదాయపు పన్ను శాఖకు సమర్పించిన వాలంటరీ డిస్క్లోజర్ స్కీమ్ నివేదిక ఇప్పుడు న్యాయస్థానం ముందుకు వచ్చింది. ఆ పత్రాల ప్రకారం... మోహన్‌లాల్ వద్ద కేవలం నాలుగు మాత్రమే కాకుండా, మొత్తం 10 ఏనుగు దంతాలతో పాటు దంతాలతో చేసిన మరో 13 కళాఖండాలు (విగ్రహాలు) ఉన్నాయి. ఈ వివరాలను ఆయన స్వయంగా వెల్లడించారు. 2011 జూన్ నెలలో మోహన్‌లాల్‌కు చెందిన ఇళ్లు, ఆఫీసులపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కొచ్చిలోని ఆయన సొంత నివాసంలో నాలుగు ఏనుగు దంతాలు దొరికాయి. వన్యప్రాణి సంరక్షణ చట్టాల ప్రకారం ముందస్తు అనుమతులు లేకుండా ఇలాంటి నిషేధిత వస్తువులను దగ్గర ఉంచుకోవడం నేరం కావడంతో కేరళ అటవీ అధికారులు నాడు ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారం గత పదేళ్లుగా కోర్టు పరిధిలోనే నలుగుతోంది.

మరోవైపు, మోహన్‌లాల్ ఎలాంటి చట్టవిరుద్ధ పనులకు పాల్పడలేదని ఆయన తరపు న్యాయవాదులు వాదిస్తున్నారు. ప్రభుత్వం గతంలో ప్రవేశపెట్టిన ప్రత్యేక 'ఐవరీ అమ్నెస్టీ' పథకం కింద ఈ సమాచారాన్ని ముందే డిక్లేర్ చేశామని కోర్టుకు వివరించారు. అయితే, ఐటీ శాఖకు వివరాలు అందజేసినప్పటికీ... అటవీ చట్టాల ప్రకారం ఈ దంతాలను కలిగి ఉండటానికి అవసరమైన అధికారిక యాజమాన్య ధ్రువీకరణ పత్రాన్ని మోహన్‌లాల్ సకాలంలో పొందారా? లేదా? అనే లీగల్ పాయింట్‌పైనే ప్రస్తుతం హైకోర్టులో ప్రధానంగా విచారణ సాగుతోంది.

# 28 ఏళ్ల గ్యాప్ తర్వాత మ్యాజిక్ కాంబో 'కింగ్ 100' మూవీలో టబు ఎంట్రీ!





టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున కెరీర్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న 100వ చిత్రం (కింగ్ 100) ఈ మూవీ గురించి వస్తున్న ఒక్కో అప్‌డేట్ అంచనాలను ఆకాశానికి తీసుకెళ్తోంది. ముఖ్యంగా నాగార్జున సరసన ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించిన అలనాటి అందాల తార టబు.. దాదాపు 28 ఏళ్ల సుదీర్ఘ గ్యాప్ తర్వాత మళ్లీ నాగ్ సరసన ఈ సినిమాలో కనిపించబోతోందనే వార్త టాలీవుడ్‌లో సెన్సేషన్‌గా మారింది. అయితే ఈసారి ఆమె రోల్ చాలా డిఫరెంట్‌గా ఉంటుందని టాక్. ఆ ఇంట్రెస్టింగ్ డీటెయిల్స్ ఇప్పుడు చూద్దాం. ఊహించని రోల్‌లో కనిపించనున్న టబు: గతంలో నాగార్జున, టబు కాంబినేషన్ అనగానే ప్రేక్షకులకు వారిద్దరి మధ్య కెమిస్ట్రీ, రొమాంటిక్ సీన్స్ మూవీస్ నిన్నేపెళ్లాడట, ఆవిడా మా ఆవిడే, ఇలా ఎన్నో గుర్తొస్తాయి. అప్పట్లో వీరిద్దరికీ ఇండస్ట్రీలో ఒక ప్రత్యేకమైన అభిమాన వర్గం ఉంది. అయితే, ఈ 100వ సినిమాలో టబు హీరోయిన్‌గా కాకుండా.. నెగటివ్ షేడ్స్ ఉన్న ఒక పవర్‌ఫుల్ ప్రతినాయిక పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. ఇన్నాళ్లూ వీరిని లవర్స్‌గా చూసిన ఆడియన్స్‌కు.. ఇప్పుడు నాగ్‌కు అపోజిట్‌గా టబు విలనిజం చూపించబోతోందనే బజ్ సినిమాపై క్యూరియాసిటీని రెట్టింపు చేసింది : అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున స్వయంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి రా కార్తీక్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇండస్ట్రీ టాక్ ప్రకారం.. పేదరికం నుంచి స్వయంకృషితో ఒక పెద్ద సంపన్నుడిగా ఎదిగిన ఓ వ్యక్తి జీవిత కథ ఆధారంగా ఈ సినిమా రూపొందుతోందట. ఇక ఇందులో తండ్రీకూతుళ్ల మధ్య సాగే ఎమోషన్స్ సినిమాకు మెయిన్ హైలెట్ అని తెలుస్తోంది. అలాగే ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో సుష్మిత భట్ కూడా ఒక కీలక పాత్రలో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ సైలెంట్‌గా శరవేగంగా సాగుతోంది. జూలై 10 తర్వాతే అసలైన అప్‌డేట్: తాజాగా అఖిల్ అక్కినేని నటించిన 'లెనిన్' సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న నాగార్జున.. తన 100వ సినిమా గురించి ఫ్యాన్స్‌కు ఒక అదిరిపోయే హామీ ఇచ్చారు. జూలై 10 తర్వాత 'కింగ్ 100'కు సంబంధించిన అఫీషియల్ అప్‌డేట్స్ ఇస్తానని ఆయన ప్రకటించారు. ఇక దీంతో జూలై మధ్య వారం నుంచి ఈ సినిమాకు సంబంధించిన అసలైన వివరాలు, అలాగే టబు క్యారెక్టర్‌పై వస్తున్న వార్తల్లో నిజమెంత అనే విషయాలపై మేకర్స్ క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది.బాక్సాఫీస్ దగ్గర కింగ్ మార్క్ ర్యాంపేజ్: నాగార్జున తన కెరీర్‌లో ఎన్నో మైల్ స్టోన్ సినిమాలు చేశారు. ఇప్పుడు రాబోతున్న ఈ 100వ సినిమా ఆయనకు మరింత స్పెషల్. 28 ఏళ్ల తర్వాత టబు లాంటి వెర్సటైల్ యాక్ట్రెస్ ఈ ప్రాజెక్ట్‌లోకి రావడం, అది కూడా విలన్ పాత్ర అనగానే అంచనాలు నెక్స్ట్ లెవెల్‌కు వెళ్లిపోయాయి. ఇక అధికారిక ప్రకటన వచ్చే వరకు ఇవన్నీ ఇండస్ట్రీ బజ్ అయినప్పటికీ.. ఒకవేళ ఇదే నిజమైతే మాత్రం థియేటర్లలో నాగ్, టబుల మైండ్ బ్లోయింగ్ పర్‌ఫార్మెన్స్‌తో బాక్సాఫీస్ దగ్గర కింగ్ మార్క్ ర్యాంపేజ్ చూడటం ఖాయం

# 'అమీర్ లోగ్' టీజర్.. ఫుల్ గా హైప్ పెంచేలా.

చిన్న సినిమాకు ప్రేక్షకుల్లో గుర్తింపు రావాలంటే కంటెంట్ తో పాటు సరైన ప్రమోషన్, రిలీజ్ కూడా చాలా ముఖ్యం. ఆ విషయంలో టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి చిన్న చిత్రాలకు తనవంతు అండగా నిలుస్తున్నారు. వైవిధ్యమైన కంటెంట్ తో తెరకెక్కిన సినిమాలను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. తాజాగా యూత్ ఫుల్ ఎంటర్టైనర్ గా రూపొందిన అమీర్ లోగ్ సినిమాకు ఆయనకు చెందిన స్పిరిట్ మీడియా అండగా నిలిచింది. ఇప్పటికే ఆ చిత్రంపై ఆసక్తి నెలకొనగా.. తాజాగా విడుదలైన టీజర్ సినిమాపై హైప్ మరింత పెంచేలా కనిపిస్తోంది. హైదరాబాద్ రామానాయుడు స్టూడియోస్ లో జరిగిన కార్యక్రమంలో అమీర్ లోగ్ టీజర్ ను మూవీ టీమ్ రిలీజ్ చేసింది. ప్యూర్ హైదరాబాదీ సోల్ అనే కాన్సెప్ట్ కు తగ్గట్లుగానే టీజర్ ను కట్ చేశారు. హైదరాబాద్ గల్లీలు, లోకల్ కల్చర్, అక్కడి యువత మాట్లాడుకునే స్లాంగ్ తో టీజర్ ఫన్నీగా సాగింది. ముఖ్యంగా ముగ్గురు స్నేహితుల మధ్య వచ్చే సన్నివేశాలు, కామెడీ డైలాగ్స్ యూత్ ను ఆకట్టుకునేలా ఉన్నాయి. సాధారణంగా హైదరాబాద్ బ్యాక్ డ్రాప్ తో సినిమాలు వచ్చినప్పుడు అక్కడి కల్చర్ న్యాచురల్ గా చూపించడం కీలకం. ఏమాత్రం తేడా వచ్చినా ఆర్టిఫీషియల్ గా అనిపించే అవకాశం ఉంటుంది. అయితే అమీర్ లోగ్ టీజర్ లో మాత్రం ఆ విషయంలో మూవీ టీమ్ జాగ్రత్తలు తీసుకున్నట్లు కనిపిస్తోంది. లోకల్ స్లాంగ్, గల్లీ ముచ్చట్లు, యువత మధ్య జరిగే సరదా సంభాషణలను సహజంగా చూపించే ప్రయత్నం చేశారు. సినిమాలో ఎంసీ హరి, మనోజ్, శశిధర్ లీడ్ రోల్స్ లో నటించారు. హైదరాబాద్ గల్లీల్లో తిరిగే ముగ్గురు యువకుల పాత్రల్లో వీరు సహజంగా కనిపించారు. ముఖ్యంగా వారి మధ్య కెమిస్ట్రీ, బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ టీజర్ లో హైలైట్ గా నిలిచాయి. కొత్త నటీనటులే అయినప్పటికీ పాత్రలకు తగ్గట్లుగా కనిపించడం సినిమాకు ప్లస్ అయ్యే అవకాశం ఉంది. వేద జలంధర్, రావణ్ నిట్టూరు, విశ్వేందర్ రెడ్డి, సాయియోగి కీలక పాత్రల్లో నటించారు.




Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com